ఏరువాక పౌర్ణమి ప్రారంభం

ఏ.గొల్లపల్లి గ్రామంలో ఏర్పాటు చేసిన ఏరువాక పౌర్ణమి కార్యక్రమాన్ని ప్రారంభించిన చిత్తూరు జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్ పూతలపట్టు శాసనసభ్యులు మురళీమోహన్

-2లో

విశాలాంధ్ర

తిరుపతి జిల్లా

చిత్తూరు జిల్లా

గురువారం 12, జూన్ 2025 | 8 పేజీలు

అధికారులా.. విఐపిలా..!

- గ్రామ సచివాయలంలో కరువైన అధికారులు జాడ
- విధులకు అధికారులు డుమ్మా..
- ఎప్పుడు వస్తారో.. ఎటువెళ్తారో...

విశాలాంధ్ర–దొరవారిసత్రం: ప్రజల వద్దకే సుపరిపాలన అంటూ గత ప్రభుత్వం ప్రవేశ పెట్టిన సచివాలయం వ్యవస్థ అటకెక్కింది. గ్రామాల్లోని ప్రజలకు అన్ని శాఖల అధికారులు నిరంతరం అందుబాటులో ఉండాలని ఒక్కొక్క సచివాలయానికి 11 నుండి 12 మంది సిబ్బందిని నియమించారు. గ్రామ సచివాలయల్లో మాత్రం సచివాలయం సిబ్బంది విఐపిల్లా వస్తూ వెళుతున్నారని పలువురు ఆరోపిస్తున్నారు. తిరుపతి జిల్లా దొరవారిసత్రం మండల పరిధిలో 11 సచివాలయాలు ఉన్నాయి. ఈ సచివాలయాల్లో పంచాయతీ కార్యదర్శి, విఆర్వో, డిజిటల్ అసిస్టెంట్, ఇంజినీర్ అసిస్టెంట్, వెల్ఫేర్ అసిస్టెంట్, మహిళ పోలీస్, అగ్రికల్చర్, వెటర్నరి అసిస్టెంట్ తదితర శాఖలకు సంబంధించి సిబ్బందిని అధికారులు ఏర్పాటు చేశారు. అయితే మండలంలోని ఉచ్చూరు, తనయాలి, పొలిరెడ్డిపాళ్లెం, ఏకోల్లు తదితర సచివాలయాల్లో సక్రమంగా అధికారులు హాజరు కావడం లేదని పలువురు విమర్శిస్తున్నారు. బుధవారం తనయాలి, ఉచ్చూరు సచివాలయాల్లో మధ్యాహ్నం 12 గంటల వరకు కూడా ఒక్కొక్క అధికారి మాత్రమే హాజరు కావడంతో ఖాళీ కుర్చేలు దర్శనమిచ్చాయి.

ఆడిండే ఆటగా పంచాయతీ కార్యదర్శులు..
సచివాలయ అడ్మిన్ పంచాయతీ కార్యదర్శులకు పగ్గాలు అందించారు. అయితే ఈ పంచాయతీ కార్యదర్శులు ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తున్నారు. ముఖ్యంగా తనయలి గ్రామ పంచాయతీ కార్యదర్శి, ఉచ్చూరు పంచాయతీ కార్యదర్శులు సచివాలయానికి సక్రమంగా హాజరు కావడం లేదు. బుధవారం మధ్యాహ్నం అయినా కూడా సచివాలయాలకు హాజరు కాకపోవడం పట్ల పలువురు విమర్శిస్తున్నారు. ఈ విషయంపై ఎంపిడీవో గోవర్ధన్‌ను వివరణ కోరగా విచారించి చర్యలు తీసుకుంటామన్నారు.

నేటి నుండి మామిడి కొనుగోళ్లు

- ప్రాసెసింగ్ కంపెనీలు రూ.8 రాష్ట్ర ప్రభుత్వం తరపున రైతులకు ప్రోత్సాహకంగా మరో రూ.4 అందజేయడం జరుగుతుంది
- రాంప్, మండిల వారు మార్కెట్ ఏడి వద్ద రిజిస్ట్రేషన్ చేసుకోవాలి
- జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్

విశాలాంధ్ర–చిత్తూరు: జిల్లాలో గురువారం నుంచి రాంప్, మండీలు వారు మామిడి కొనుగోలు చేసుకోవచ్చునని జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్ పేర్కొన్నారు. బుధవారం సాయంత్రం జిల్లా సచివాలయంలోని సమావేశపు మందిరం నందు జిల్లా కలెక్టర్ జిల్లా జాయింట్ కలెక్టర్ జి విద్యాధరి, జిల్లా ఉద్యాన శాఖ అధికారి మధుసూదన్ రెడ్డిలతో కలిసి రాంప్, మండీలు ద్వారా మామిడి కొనుగోలు అంశాల పై రాంప్, మండీల వ్యాపారస్తులు, ఉద్యాన శాఖ అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ రాంప్, మండిల వ్యాపారస్తులు తప్పని సరిగా మార్కెట్ ఏడి వద్ద రిజిస్ట్రేషన్ చేసుకోవాలన్నారు. రిజిస్ట్రేషన్ చేసుకున్న వారు మాత్రమే మామిడికాయలు కొనుగోలు చేయాలన్నారు. రాష్ట్ర ప్రభుత్వం తోతాపూరి మామిడికి మద్దతు ధర ప్రకటించిన దీన్ని పూర్తిస్థాయిలో రైతులకు న్యాయం జరిగేలా రాంప్, మండిల వ్యాపారస్తులు సహకరించాలన్నారు. రాంప్, మండీల వారు ఏ రైతుల నుండి ఎన్ని టన్నుల కొనుగోలు చేశారు. రైతు పేర్లు మామిడికాయల లారీలు ఏ కంపెనీకి లేదా ఇతర రాష్ట్ర లకు వెళుతున్నా అంశాలను, ప్రాసెసింగ్ కంపెనీ వద్ద షిఫ్ట్ లు వారీగా విధులు నిర్వహిస్తున్న ఇన్చార్జిలను నియామకం చేయడం జరుగుతుందని అందులో ఒకరు కచ్చితంగా ఆర్ ఎస్ కే ఇంచార్జ్ ఉన్న సమయంలో ఆ ప్రాసెసింగ్ కంపెనీ వద్దకు అందిన రైతుల పూర్తి వివరాలలో గ్రామం, మండల వాహనం నెంబరు, క్వాంటిటీ, ఆధార్ నెంబర్, బ్యాంకు ఖాతా వివరాలు సంబంధిత ఫోన్ నంబర్లను ప్రొఫార్మా నందు పూర్తి వివరాలను ప్రాసెసింగ్ కంపెనీల వద్ద పర్యవేక్షణను నియామకం కాబడ్డ ఉద్యాన, వ్యవసాయ, ఏపియంలు, ఏపిఓ లు నమోదు చేయాలన్నారు. ప్రాసెసింగ్ కంపెనీలు 8 రూపాయలు రాష్ట్ర ప్రభుత్వం తరపున రైతులకు ప్రోత్సాహకంగా రూ.4 అందజేయడం జరుగుతుందని తెలిపారు. రాంప్, మండి వ్యాపారస్తులు మాట్లాడుతూ

-2లో

అమలుకాని చంద్రబాబు దిశానిర్దేశం..?

- క్యాడర్ సమన్వయం గాలికి
- వైకాపా కోవర్టులకే పెద్దపీట
- వర్గ విభేదాలతో ముఖం చాటేసిన సీనియర్లు
- కూటమి అధికారానికి నేటికి ఏడాది

విశాలాంధ్ర–వెదురుకుప్పం: టిడిపిలో కోవర్టులకు స్థానం లేదని ఆ పార్టీ అధినేత చంద్రబాబు నాయుడు వ్యాఖ్యానాలు జిడి నెల్లూరు నియోజక వర్గంలో సంచలం కలిగిస్తున్నాయి. ఇతర పార్టీల నుంచి వచ్చేవారిని పార్టీలో చేర్చుకోవాలంటే అధిస్థానం వర్గం అనుమతి తప్పనిసరి అనడం చర్చనీయాంశంగా మారింది.నేటికి ప్రభుత్వం ఏర్పడి ఏడాది పూర్తి అవుతున్నందున ఎమ్మెల్యేలు కార్యకర్తలు ప్రజల్లోకి వెళ్లి ప్రభుత్వం చేపట్టిన అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను వివరించాలని చెప్పారు.అవినీతి, అక్రమాలకు పాల్పడితే వన్ టైమ్ ఎమ్మెల్యేలుగా మిగిలిపోతారని హెచ్చరికలు జారీ చేసిన విషయం తెలిసిందే.చంద్రబాబు వ్యాఖ్యానాలు ఇప్పుడు ప్రతి చోట చర్చలకు తావిస్తున్నాయి. ఈ ఏడాది మార్చి ఒకటవ తేదీ జిడి నెల్లూరుకు వచ్చిన సీఎం చంద్రబాబుకు కొందరు వైకాపా కోవర్టులపై కొందరు ఫిర్యాదులు చేసారు. దీనితో ఇతర పార్టీల నుంచి వచ్చిన వారికి తెలిసీ, తెలియ కుండా సహాయం చేస్తే సహించబోనని హెచ్చరించారు. అయినా వారి అతిపెత్తనం కొనసాగుతోందని ఆ పార్టీ క్షేత్రస్థాయి నాయకులు బహిరంగ ఆరోపణలు చేస్తున్నారు.జీడి నెల్లూరు ఎమ్మెల్యే డా థామస్ ప్రస్తుత పి ఏ చంద్రశేఖర్ గతంలో అప్పటి చిత్తూరు వైసిపి ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులు వద్ద పనిచేశారు.ఇప్పటికీ వీరికి వైసిపి నేతలతో సంబంధం ఉందని అంటున్నారు.నియోజక వర్గంలో కాంట్రాక్టు వర్కులు,ఉద్యోగుల బదిలీలు,నియామకాలు తదితర వ్యవహారాలు అన్నీ వీరి కనుసన్నల్లో జరుగుతున్నాయని కోడై కూస్తోంది.ఆఖరికి పార్టీ మండల కమిటీ అధ్యక్షుల నియామకంలో కూడా వైకాపా కోవర్టులు జోక్యం కల్పించుకున్నారని కొందరు పార్టీ నాయకులు అధిష్టాన వర్గానికి ఫిర్యాదులు చేసినట్లు సమాచారం. వీరు కొందరి వద్ద డబ్బు తీసుకుని పదవులు కట్టబెట్టే ప్రయత్నం చేశారని ఆరోపణలు వినిపించాయి.గత నెల తిరుపతికి వచ్చిన రాష్ట్ర ఎన్నికల నిర్వహణ కమిటీ చైర్మన్ వర్ల రామయ్యను పలువురు కలసి ఫిర్యాదులు చేసారు. అధిష్టానం సీరియస్ అయ్యి కట్టుదిట్టమైన ఆదేశాలతో ఏక పక్షంగా మండల కమిటీల ఏర్పాటు నిర్ణయం ఉప సంహరించుకున్నారు. తరువాత ఎమ్మెల్యే

-2లో

నేటి నుండి మామిడి కొనుగోళ్లు

(మొదటి పేజీ తరువాయి) లారీల బదుగుల, కూలీలు రేట్లు ఎక్కువగా ఉన్నాయని దానికి అనుకూలంగా రేటు ఇవ్వాలని కలెక్టర్ దృష్టి తీసుకురాగా మీ సమస్యలన్నింటినీ నోట్ చేసుకోవడం జరిగిందని లారీల బాదుగులు కూలీల రేట్లు కు సంబంధించి అనాలసిస్ చేసిన తర్వాత మీతో చర్చించడం జరుగుతుందని కలెక్టర్ వారికి సూచించారు. ఈ కార్యక్రమంలో ఏ డి మార్కెటింగ్ పరమేశ్వర రెడ్డి, ఉద్యాన శాఖ అధికారులు, రాంప్, మండిల వ్యాపారస్తులు తదితరులు పాల్గొన్నారు.

దిశా నిర్దేశం

(మొదటి పేజీ తరువాయి) డా. థామస్ పారదర్శకంగా ఎన్నికలు నిర్వహిస్తామని చెప్పడంతో గొడవలు సర్దుమనిగిన సంగతి బహిరంగ రహస్యం. మండల అధ్యక్షులు పదవి ఇప్పిస్తామని పెనుమూరు మండల నేత వద్ద తీసుకున్న లక్షల రూపాయిలు వాపసు చేసినట్టు తెలిసింది.జీడి నెల్లూరు నియోజకవర్గం లో జరుగుతున్న అన్ని వ్యవహారాలపై సమగ్ర నివేదిక తయారు చేసి అధిష్ఠానం వర్గానికి పంపినట్టు రాష్ట్ర నాయకుడు ఒకరు చెప్పారు.ముఖ్యమంత్రి చంద్రబాబు జీడి నెల్లూరు పర్యటన లో క్యాడర్ నిరాదరణ కు గురవుతున్నారని అసహనం వ్యక్తం చేసిన విషయం అందరికీ తెలిసిందే.ఈ సందర్భంగా కార్యకర్తే పార్టీ కి అధినేత అంటూ వ్యాఖ్యలు చేశారు.ఈ నేపథ్యంలో జీడి నెల్లూరు నుంచి పిర్యాదులు అందుతున్నాయని ఇంచార్జి మంత్రి,ఎంపీ,స్థానిక ఎమ్మెల్యే లు కలసి టిడిపి క్యాడర్ తో సమావేశాలు నిర్వహించి సమన్వయపరచుకోవాలని ఆదేశాలు ఇచ్చారు.అయితే చంద్రబాబు దిశా నిర్దేశాలు అమలుకాలేదని పార్టీ శ్రేణులు వాపోతున్నారు.ఈ ముగ్గురు కలసి సమన్వయ సమావేశాలు ఏర్పాటు చేయలేదని అంటున్నారు.దీంతో జీడి నెల్లూరు లో వర్గ విభేదాలు భగ్గుమంటున్న పరిస్థితి మరింత పెరుగుతోందని సీనియర్లు అంటున్నారు.ఇప్పటికే నియోజకవర్గ పరిధి ఆరు మండలాల్లో ఎంతో కాలంగా ప్రతిపక్ష పార్టీల పై పోరాటం చేసి టిడిపి గెలుపు కోసం అహర్నిశలు కృషి చేసిన సీనియర్ నాయకులు ఎమ్మెల్యే తో సఖ్యత లేకుండా ముఖం చాటేశారని ద్వితీయ శ్రేణి నాయకులు చెబుతున్నారు.త్వరలో నియోజకవర్గ పరిధిలో వైకాపా కోవర్టుల ఆధ్వర్యంలో జరుగుతున్న అక్రమాలపై అధిష్టానం దృష్టికి తీసుకెళ్లి కార్యకర్తల తో న్యాయపోరాటం చేస్తామని టిడిపి నియోజకవర్గ స్థాయి దళితనాయకుడు ఒకరు వివరించారు.ఏది ఏమైనా టిడిపి అధినేత చంద్రబాబు నాయుడు జీడి నెల్లూరు టిడిపి క్యాడర్ ఎదుర్కొంటున్న ఇబ్బందుల పై దృష్టి సారించి వైకాపా కోవర్టుల ఆగడాలు అరికట్టాలని విజ్ఞప్తి చేస్తున్నారు.కూటమి ప్రభుత్వం అధికారం చేపట్టి నేటి తో ఏడాది పూర్తయిన సందర్భంగా అభివృద్ధి పనులు ప్రజానీకానికి తెలిపి పండుగ వాతావరణం కల్పించాలని అధిష్ఠానం తెలిపింది.అతరహా లో జీడి నెల్లూరు లో సమన్వయం తో జరుపుకుంటారా వేచిచూడాల్సి ఉంది.సుదీర్ఘ కాలం తర్వాత జీడి నెల్లూరు లో టిడిపి జెండా ఎగిరిన నేపథ్యంలో గ్రూప్ రాజకీయాలతో క్షేత్ర స్థాయి క్యాడర్ నలిగిపోతోందని చెప్పొచ్చు.పార్టీ అధిష్ఠానం దృష్టి సారించి చక్కబెట్టే చర్యలు చేపట్టాలని లేని పక్షం పార్టీకి తీరని నష్టం వాటిల్లే అవకాశం ఉందని రాజకీయ విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు.

దూడ పై దాడి చేసి చంపి తిన్న చిరుత

భయాందోళనలో గ్రామస్తులు

విశాలాంధ్ర-చౌడేపల్లి: దూడపై దాడి చేసి చంపిన చిరుత పులి, అంకాలమ్మ గుడి గల అటవీ ప్రాంతం లో జరిగిన పిల్లల సంఘటన లో మండలం లోని గోసుల కురపల్లికి చెందిన కుమార్ పొలం వద్ద ఆవు, దూడ లకు నివాసం ఏర్పాటు చేసిన వైనం పగలు అంతాపొలం వద్ద ఉంటున్న కుమార్ కుటుంబం. రాత్రి కి స్వ గ్రామానికి చేరుకొని ఉదయం పాలు కొరకు పొలం వద్ద కు వెళ్లి చూడగా గాయాలు తో పడి మృతి చెందిన దూడ, అటవీ శాఖ అధికారులు తెలివగా సంఘటన స్థలానికి చేరుకొని పరిశీలించగా దాడి కారణం గా నే మృతి చెందినదని అధికారులు నిర్ధారించారు.

ఏరువాక పౌర్ణమి ప్రారంభం

విశాలాంధ్ర - పూతలపట్టు : పూతలపట్టు నియోజకవర్గం తవణంపల్లి మండలంలోని ఏ గొల్లపల్లిలో బుధవారం ఏరువాక పౌర్ణమి ఉత్సవాన్ని గ్రామీణ రైతుల ఘనముగా నిర్వహించారు .ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా విచ్చేసిన చిత్తూరు జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్ మరియు పూతలపట్టు శాసనసభ్యులు డాక్టర్ కలికిరి మురళీమోహన్‌కి స్థానిక మండల నాయకులు రైతులు అధికారులు పూలమాలలు దుశ్శాలవతో సత్కరించగా మహిళలు కర్పూర హారతులు అందించి అపూర్వ ఆహ్వానం పలికారు. ఈ సందర్భంగా రైతులు తమ సంప్రదాయ పద్ధతుల్లో ఎద్దులను అలంకరించి నాగలి పూజలు నిర్వహించారు. అనంతరం సంప్రదాయ బద్ధంగా భూదేవికి ఎమ్మెల్యే ప్రత్యేకపూజలు నిర్వహించి పొలములో దుక్కు దున్ని పండగను అచారముగా ప్రారంభించారు. ఈ సందర్భంగా పూతలపట్టు ఎమ్మెల్యే కే.మురళి మోహన్ మాట్లాడుతూ మన దేశం వ్యవసాయ ఆధారిత దేశం అని రైతు బాగుంటే దేశ బాగుంటుంది. అంకితముగా జరుపుకునే ఈ ఏరువాక పౌర్ణమి రైతు జీవితం పట్ల గౌరవాన్నిల తెలిపే పండుగ అని అన్నారు. వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు అయిన ఈ కార్యక్రమంలో రైతులకు వానాకాలం పంటలపై అవగాహన కల్పించడంతోపాటు సాగునీటి ప్రాధాన్యత ప్రకృతి వ్యవసాయం వంటి అంశాలపై స్పష్టత ఇచ్చారు. సంప్రదాయానికి ప్రతిరూపముగా ఏరువాక పౌర్ణమి ప్రతి సంవత్సరం జ్యేష్ఠ శుద్ధి పౌర్ణమి నాడు జరుపుకునే ఏరువాక పౌర్ణమి కర్షకల పండుగగా ప్రాచీన కాలము నుంచి కొనసాగుతుందన్నారు. వర్షకాలం రుతువు ఆరంభములో మృగశిర నక్షత్ర రాకను స్వాగతిస్తూ భూదేవి పూజించి నాగలి దుక్కి తొలిసారి దున్నడం ద్వారా రైతులు తమ వ్యవసాయసీజనును ప్రారంభిస్తారు. ఈ కార్యక్రమంలో తాసిల్దార్ సుధాకర్, తవణంపల్లి క్లస్టర్ ఇంచార్జి మోహన్ నాయుడు, సునీల్ చౌదరి, బంగారుపాల్యం మార్కెట్ కమిటీ చైర్మన్ భాస్కర్ నాయుడు, సర్పంచ్ ప్రవీణ్, జిల్లా వ్యవసాయ శాఖ అధికారి మురళీకృష్ణ, రైతు సంఘాల నాయకులు గ్రామస్తులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

గంగజాతరలో బొజ్జల రిషితారెడ్డి

విశాలాంధ్ర-తొట్టంబేడు: తొట్టంబేడు మండలం కల్లిపూడిలో బుధవారం జరిగిన గంగజాతర వేడుకల్లో శ్రీకాళహస్తి శాసన సభ్యులు బొజ్జల వెంకటసుధీర్ రెడ్డి సతీమణి బొజ్జల రిషితారెడ్డి పాల్గొన్నారు. కల్లిపూడి గ్రామస్థులు ఈమెకు ఘనంగా స్వాగతం పలికారు. అమ్మవారి దర్శన ఏర్పాట్లు చేశారు. అనంతరం అమ్మవారి తీర్థ ప్రసాదాలు అందజేశారు. ప్రజలందరూ సుఖ సంతోషా లతో ఉండాలని బొజ్జల రిషితారెడ్డి వేడుకు న్నారు. ఈ కార్యక్రమంలో టీడీపీ మండల అధ్యక్షులు రావిళ్ల మునిరాజానాయుడు, ఆ పార్టీ నేతలు మిన్నల రవి, పేట బాలాజీరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

తోతాపురి మామిడికి మద్దతు ధర ఇవ్వాలి

మామిడి గుజ్జు పరిశ్రమల వద్ద పరిస్థితిని పరిశీలించిన జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్

విశాలాంధ్ర-చిత్తూరు: రాష్ట్ర ప్రభుత్వం తోతాపురి మామిడి రైతులకు ప్రకటించిన మద్దతు ధరను రైతులకందించేలా మామిడి గుజ్జు యాజమాన్యాలు పనిచేయా లని జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్ పేర్కొన్నారు బుధవారం పూతల పట్టు నియోజక వర్గం తవణంపల్లి మండలంలోని జి సి ఆర్ ఫుడ్ అండ్ బేవరేజెస్ ప్రైవేట్ లిమిటెడ్, ఎం ఓ ఎఫ్ పి ఐ, ఫీల్ ఫ్రెష్ ఫుడ్స్ ప్రైవేట్ లిమిటెడ్ లను జిల్లా కలెక్టర్ ఆకస్మిక తనిఖీ చేశారు. తనిఖీ లో భాగంగా రైతులకు అందిస్తున్న మద్దతు ధర, ఇతర సంబంధిత అంశాలకు పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ. తోతాపురి మామిడి కరానికి ప్రభుత్వం అందిస్తున్న మద్దతు ధరను పూర్తిస్థాయి అమలు చేయాలన్నారు. ప్రతి మామిడి గుజ్జు పరిశ్రమ వారు వారి సామర్థ్యం మేరకు జిల్లాలో పండించే తోతాపురి మామిడిని మాత్రమే కొనుగోలు చేయాలన్నారు. తద్వారా రైతులకు మేలు చేసిన వారు అవుతారన్నారు. ఈ దిశగా గుజ్జు పరిశ్రమ యజ మానులు కృషిచేయాలని తోతాపురి మామిడి మద్దతు ధర ను పూర్తిగా అంద జేయాలని ఈ విషయంలో రైతులకు జిల్లా యంత్రాంగానికి సహకరించాలన్నారు. మామిడి గుజ్జు యాజమాన్యాల వారు సంబంధిత తోతాపురి మామిడి రైతులకు వారి సామర్థ్యం మేరకు రైతులకు ముందస్తుగా టోకెన్లు మంజూరు చేసి దాని ప్రకారం పక్వానికి వచ్చిన కాయలు మాత్రమే కోసుకొని వచ్చి గుజ్జు కేంద్రాలకు అందించేలా చర్యలు చేపట్టాలన్నారు.. ఈ విషయంలో ఆర్ఎస్ కె ఇన్చార్జి లు రైతులకు పూర్తిగా అవగాహన కల్పించాలని ఆదేశించారు.ప్రతి మామిడి గుజ్జు పరిశ్రమ వద్ద ప్రభుత్వం ప్రకటించిన మద్దతు ధర సంబంధించిన బోర్డును ప్రదర్శించాలని,గుజ్జు పరిశ్రమల వద్ద విధులకు కేటాయింపబడ్డ సిబ్బంది వద్ద తోతాపురి మామిడి రైతుల పేర్లను కచ్చితంగా నమోదు చేసుకోవాలన్నారు. అప్పుడే ప్రభుత్వం ద్వారా అందించే రాయితీ ని పొంద గలరన్నారు. ఈ కార్యక్రమంలో తవణంపల్లి తహసీల్దార్ సుధాకర్ సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

పాఠశాలలు, హాస్టళ్లకు సన్న బియ్యం

బియ్యం పక్కదారి పట్టకుండా క్యూఆర్ కోడ్ అమలు

జిల్లా సంయుక్త కలెక్టర్ శుభం బన్సల్

విశాలాంధ్ర-తిరుపతి కలెక్టరేట్: నేటి నుండి తిరుపతి జిల్లాలో పాఠశాలలు, హాస్టల్లలో మధ్యాహ్న భోజన పథకానికి సన్న బియ్యం ఆర్అండ్ఆర్ రకంతో నాణ్యతగా పిల్లలకు మంచి ఆహారాన్ని అందించే గొప్ప కార్యక్రమం చేపడుతున్నామని, బియ్యం క్యూఆర్ కోడ్ తో పక్కదారి పట్టకుండా చర్యలు చేపడుతున్నామని జిల్లా జాయింట్ కలెక్టర్ శుభం బన్సల్ పేర్కొన్నారు. ఈ సందర్భంగా జెసి వివరిస్తూ ప్రభుత్వం కేటాయింపుల ప్రకారం తిరుపతి జిల్లాలోని ప్రభుత్వ పాఠశాలలకు, ప్రభుత్వ వసతి గృహాలకు సన్న రకం ఫైన్ వెరైటీ బియ్యమును (బిపిఎల్ రకం) 25 కేజీల ప్యాకింగ్ చేసి సరఫరా చేయుటకు ఏర్పాటు చేయడమైనదని, జిల్లాలోని 1867 పాఠశాలలకు 7614 ప్యాకెట్లు, ప్రభుత్వ హాస్టల్లకు 9400 ప్యాకెట్లు, తిరుపతిలోని ఇస్కాన్ వారి ద్వారా మధ్యాహ్న భోజన పథకంనకు 3377 ప్యాకెట్లు అక్షయపాత్ర ద్వారా మధ్యాహ్న భోజన పథకంనకు 1353 ప్యాకెట్ మొత్తముగా 21744 ప్యాకెట్లు జిల్లాలోని స్కూళ్లకు, ప్రభుత్వ హాస్టల్స్ కు చేరవేయడం జరిగిందనీ తెలిపారు. ప్రభుత్వం వారి ఆదేశాల ప్రకారం బియ్యము పక్కదారి పట్టకుండా ప్రతి ప్యాకెట్ పై క్యూఆర్ కోడ్ పద్ధతిని అమలు చేయడమైనదని, ఏ ఎమ్మెల్ఎస్ పాయింట్ నుండి బియ్యం వచ్చిందని ట్రాకింగ్ డిజిటల్ గా చేయగలగొచ్చని తెలిపారు. పాఠశాల వారు కూడా ప్యాకెట్ తనిఖీ చేసుకొని తీసుకుంటున్నారని తెలిపారు. ముఖ్యమంత్రి, పౌరసరఫరాల శాఖ మంత్రి ఆధ్వర్యంలో ఈ మంచి కార్యక్రమం చేపట్టడం జరుగుతోందని తెలిపారు. జిల్లాలో ఖరీఫ్ రబీ సీజన్లలో గత మూడేళ్లలో మొట్ట మొదటి సారిగా 95000 మెట్రిక్ టన్నుల సేకరణ చేయడం జరిగిందనీ అన్నారు. ఈ రకమైన సన్న బియ్యం 8 జిల్లాలకు తిరుపతి చిత్తూరు, కడప, అన్నమయ్య జిల్లా పుట్టపర్తి నెల్లూరు అనంతపురం జిల్లాలకు సరఫరా చేయగలుగు తున్నామని తెలిపారు. గత 15 రోజుల నుండి ఈ కార్యక్రమం అమలుకు చర్యలు చేపట్టి రేపటినుండి సన్న బియ్యంతో మధ్యాహ్న భోజనం కార్యక్రమం ప్రారంభమవుతుందని తెలిపారు.

బహిరంగ ప్రకటన

నా కక్షిదారులు అయిన ముత్తూట్ హౌసింగ్ ఫైనాన్స్ కంపెనీ లిమిటెడ్ తిరుపతి సూచనల మేరకు తెలియ జేయడమేమనగా...తిరుపతి వాస్తవ్యులైన లేట్ కె.సుబ్రమణ్యం రెడ్డి గారి కుమారుడు కె.రవిరెడ్డి గారు దిగువ షెడ్యూలు దాఖలా ఆస్తులకు సంబంధించిన ఒరిజినల్ పత్రములు నెం.1582/1994 వేదాంత పురం నుండి తిరుపతికి వచ్చు మార్గ మధ్యంలో దారిపోయినది.సదరు విషయమైన ఎం.ఆర్.పల్లి ఎస్‌హెచ్ఓ నందు 10.04.2025న ఫిర్యాదు చేయడమైనది. కావున సదరు పత్రములు ఎవరికైనా దొరికిన యెడల దిగువ తెలిపిన చిరునామాకు 07 రోజులలోపు తెలియజేయగలరు.

SCHEDULE: Chittoor District - Sri Balaji Registration District - Tirupati - Tirupati Rural Sub-District -Tirupati Rural Mandal - No.21 Thummala gunta Group - No.47, Vedanthapuram Village Accounts & Village maj'ara Vaddipalle - Total extent of Ac.6.92 Cents of land in Sy.Nos.209/2A to 209/2P approved by D.Dis.LP.No. 17/GI/93 in Plot No.32 (East Part) & Plot No.33 (East Part) - R.C.C.House Vide H.D.No.1-165 - bounded on: East : 33 Sq.fts Wide Layout Road West: A-Schedule Property North :50 Sq.fts Wide Layout Road South: Site in Plot No.31. In between this measuring East to West: 30 Sq.fts. or 9.150mts. North to South 72 Sq.fts. or 21.960 mts. Admeasuring 2160 Sq.fts or 240 Sq.yards of Site, in it constructed R.C.C.Ground Floor and First floor house to an extent of 935 Sq.fts together with fixtures and structures etc.,

మావిళ్ళ హరీష్,
అడ్వకేట్, నెం.100, ప్రకాశం రోడ్డు,
తిరుపతి, సెల్: 9949995779

పలు అభివృద్ధి కార్యక్రమాల్లో పాల్గొన్న ఎమ్మెల్యే నాని

విశాలాంధ్ర-చంద్రగిరి: చంద్రగిరి పట్టణంలో పలు అభివృద్ధి కార్యక్రమాలను ఎంఎల్ఏ పులివర్తి నాని బుధవారం ప్రారంభించారు. చంద్రగిరి పట్టణానికి విచ్చేసిన ఎమ్మెల్యే నానికి కూటమి ప్రభుత్వ నాయకులు కార్యకర్తలు ఘనంగా స్వాగతం పలికారు. చంద్రగిరి పట్టణం బీ.డీ కాలనీ, ద్వారకానగర్ లో ఓవర్ హెడ్ ట్యాంక్, పైప్ లైన్ లకు శిలాఫలకాన్ని ఆవిష్కరించి ప్రారంభించారు. చంద్రగిరి పట్టణంలో త్రాగునీటి సమస్యతో ఇబ్బంది పడుతున్న విషయం తెలుసుకున్న ఎమ్మెల్యే ఓవర్ హెడ్ ట్యాంక్‌తో ప్రజలకు త్రాగునీరు అందించారు. జెడ్పీటీసీ చిల్లకూరు యుగంధర్ రెడ్డి ఆహ్వానం మేరకు ఆయన ఇంటికి వెళ్లి తేనీటి విందును స్వీకరించారు. చంద్రగిరి పట్టణంలో సుమారు 3 కోట్ల రూపాయలతో చేసిన అభివృద్ధి పనులను ఆయన ప్రారంభించారు. ప్రజల దాహం తీర్చిన ఎమ్మెల్యేకి స్థానిక ప్రజలు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. చంద్రగిరిలో మరికొన్ని దీర్ఘకాలిక సమస్యలను అధికారుల దృష్టికి తీసుకువెళ్లి ప్రతిపాదనలు పంపాలని ఎంఎల్ఏ నాయకులకు తెలిపారు. చంద్రగిరిలో నిర్మాణంలో ఉన్న గోవిందధామం పనులను కూటమి ప్రభుత్వ నాయకులతో కలిసి పరిశీలించారు. ఈ కార్యక్రమంలో మండల స్థాయి అధికారులు కూటమి ప్రభుత్వం నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

రోటరీ క్లబ్‌లో ఉచిత క్యాన్సర్ స్క్రీనింగ్ పరీక్షలు

విశాలాంధ్ర-శ్రీకాళహస్తి: పట్టణంలోని రోటరీ క్లబ్ ఆవరణంలో రోటరీ క్లబ్ శ్రీకాళహస్తి, తిరుపతి స్విమ్స్ ఆధ్వర్యంలో బుధ వారం ఉచితంగా క్యాన్సర్ స్క్రీనింగ్ పరీక్ష లు నిర్వహించారు. సుమారు వంద మంది ఈ వైద్య శిబిరంలో పాల్గొని పరీక్షలు చేయిం చుకున్నారు. పింక్ బస్సులో మహిళలు, పురుషులకు నోటి క్యాన్సర్ పరీక్షలు, మహిళలకు రొమ్ము క్యాన్సర్ నిర్ధారణకు మామోగ్రామ్, గర్భాశయ ముఖద్వార క్యాన్సర్ నిర్ధారణ కోసం పాప్ స్మియర్ పరీక్షలను ఉచితంగా చేపట్టారు. స్విమ్స్ డైరెక్టర్ కమ్ వైస్ చాన్సలర్ డాక్టర్ ఆర్వీ కుమార్ ఆదేశాల మేరకు కమ్యూనిటీ మెడిసిన్ విభాగాధిపతి డాక్టర్ కె.నాగరాజ్ పర్యవేక్షణలో ఈ కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో స్విమ్స్ కమ్యూనిటీ మెడిసిన్ మెడికల్ ఆఫీసర్ డాక్టర్ జి.హరిత, పీఆర్వో డి.చంద్రమోహన్, రోటరీ క్లబ్ ప్రెసిడెంట్ శైలజ, సెక్రటరీ సిద్దులుగారి ప్రసాద్, క్లబ్ మెంబర్లు కండ్రిగ ఉమా, పాపగారి జనార్దన్ వెంకట ముని పార్థసారథి, కృష్ణ కుమార్, వేణుగోపాల్, బాలాజీ, జనిత, సుబ్రహ్మణ్యం, డాక్టర్ నారాయణ, డాక్టర్ వెంకట్రామన్, అనురాధ, సుబ్రమణ్యం రెడ్డి, ప్రమీలమ్మ, కళ్యాణి, పింక్ బస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

ముగిసిన సమ్మర్ క్రికెట్ క్యాంపు

విశాలాంధ్ర-గూడూరు: క్రికెట్ క్రీడ ద్వారా గూడూరు పట్టణానికి చెందిన అనేకమంది రాణించారని చిన్నతనం నుండి ఒక లక్ష్యాన్ని నిర్దేశించుకొని దాన్ని సాధించేందుకు చిన్నారులు కష్టపడాలని గూడూరు ఎమ్మెల్యే పాశం సునీల్ కుమార్ వెల్లడించారు. గూడూరు పట్టణంలోని అల్లూరు ఆదిశేషారెడ్డి ప్రభుత్వ స్టేడియంలో నెల్లూరు డిస్టిక్ క్రికెట్ అసోసియేషన్ సహకారంతో 40 రోజులుగా జరిగిన సమ్మర్ క్రికెట్ కోచింగ్ క్యాంప్ ముగిసింది. ఈ ముగింపు సమావేశానికి ముఖ్యఅతిథిగా ఎమ్మెల్యే సునీల్ కుమార్ హాజరయ్యారు. శిక్షణ పొందిన చిన్నారులకు సర్టిఫికెట్లు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అల్లూరు ఆదిశేషా రెడ్డి ప్రభుత్వం స్టేడియంలో అనేక సంవత్సరాలుగా క్రికెట్ పోటీలు ముని గిరీష్ ఆధ్వర్యంలో జరిగాయని తెలిపారు. జిల్లాలో లేని విధంగా నెట్ ప్రాక్టీస్ ఇక్కడ జరుగుతుందని గుర్తు చేశారు. గూడూరు క్రీడాకారులు జిల్లా స్థాయిలో కూడా రాణించాలని స్టేడియంలో క్రీడాకారులకు కావాల్సిన అన్ని వసతులు ఏర్పాటు చేయడం జరిగిందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో రాజశేఖర్ రెడ్డి, దశరథ రామిరెడ్డి, ముని గిరీష్, వేగూరు రాజేంద్ర ప్రసాద్, నాగేశ్వరరావు, లవ కుమార్ పాల్గొన్నారు.

అక్రమ బార్ల నియంత్రణలో మీనమేషాలు ఎందుకు?

మండల సర్వసభ్య సమావేశంలో సర్పంచ్ రవి రెడ్డి

విశాలాంధ్ర-సత్యవేడు: అక్రమ మద్యం బార్లు అరికట్టడంలో సంబంధిత నాగలాపురం ఎక్సైజ్ అధికారులు మీనమేషాలు లెక్కించడం ఎందుకని గ్రామ సర్పంచ్ రవిరెడ్డి ప్రశ్నించారు. బుధవారం సత్యవేడు మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీపీ ప్రతిమ అధ్యక్షతన పరిపాలన అధికారి త్రివిక్రమ రావు పర్యవేక్షణలో మండల సర్వసభ్య సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపీపీ ప్రతిమ వివిధ శాఖల ప్రగతిపై ఆయా అధికారులు వివరించారు. ఈ నేపథ్యంలో ఎక్సైజ్ శాఖపై చర్చ ప్రారంభం గాక సంబంధిత అధికారులు ఎవరు సమావేశానికి హాజరు కాలేదు. అయినా కూడా దాసుకుప్పం గ్రామసర్పంచ్ రవి రెడ్డి దీనిపై జోక్యం చేసుకొని మద్యం షాపుల వద్ద అక్రమ బార్లు నిర్వహణను ప్రస్తావించారు.ఒక్క దాసుకుప్పం ప్రాంతంలో నడుస్తున్న ఐదు మద్యం షాపుల వద్ద అక్రమ బార్లు కొనసాగుతున్నట్లు ఆయన ఆరోపించారు. దాదాపు 24 చిల్లర దుకాణం యజమానులే ఎలాంటి అనుమతులు లేకుండా బార్లను నడిపిస్తున్నారన్నారు. అక్రమ బార్లు యజమాని నుంచి నెలసరి మామూళ్లు అందుతుండడం వల్లే వీటిని అరికట్టడంలో నాగలాపురం ఎక్సైజ్ అధికారులు విఫలమవు తున్నట్టు ఆయన ధ్వజమెత్తారు. ఇదే గాక రోడ్డుకు ఇరువైపులా ఆర్ అండ్ బి స్థలాలు ఆక్రమణకు గురి అవుతున్న అధికారులు చోద్యం చూడడం పట్ల ఆయన ఆందోళన వ్యక్తం చేశారు. ఉద్యానవనానికి సంబంధించిన చర్చలో రాజగోపాలపురం సర్పంచ్ మధురాజు జోక్యం చేసుకొని పూలతోట పెంపకం, కూరగాయల పెంపకంపై రైతులకు అవగాహన కార్యక్రమాలు ఏర్పాటు చేయాలన్నారు. దీనికి సంబంధించిన పథకాలను రైతులకు వివరించి లబ్ధి పొందేటట్టు చూడాలని ఉద్యానవన అధికారిని కోరారు. ప్రభుత్వం నిర్దేశించిన టన్ను ఎనిమిది వేల రూపాయలకు తోతాపురి మామిడిని పాలగుంట కంపెనీ యాజమాన్యం తీసుకోవడం లేదని పుదుకుప్పం ఎంపిటిసి సరవన సభ అధ్యక్షులకు విన్నవించారు. మండలంలో ఈ విద్యా సంవత్సరం నుంచి 12 మోడల్ ప్రైమరీ స్కూల్ ప్రారంభం అవుతుందని ఎంఈఓ 2 ఉష పేర్కొన్నారు. అలాగే కన్నవరం ప్రాథమిక ఉన్నత పాఠశాలను ప్రభుత్వం హైస్కూల్ స్థాయికి శ్రేణీకరించడం జరిగిందన్నారు. ప్రభుత్వ ఆసుపత్రిలో గైనకాలజిస్ట్ నియమించడం వల్ల ఇకపై డెలివరీ కేసులు చూడడం జరుగుతుంది అని స్థానిక ప్రభుత్వ కమ్యూనిటీ వైద్యశాల వైద్యాధికారి డాక్టర్ హరిప్రసాద్ సభ దృష్టికి తెచ్చారు. కాగా రోడ్లు భవనాల శాఖ, ఆర్టీసీ, ఎక్సైజ్, విద్యుత్ శాఖ, పంచాయతీ రాజ్, రెవెన్యూ తదితర శాఖ అధికారులు మండల సర్వసభ్య సమావేశానికి డుమ్మా కొట్టడం పట్ల ఎంపీపీ ప్రతిమ సీరియస్ అయ్యారు. ప్రతిసారి కొందరు అధికారులు గైర్హాజర్ కావడంపై నోటీసులు జారీ చేయాలని పరిపాలన అధికారి త్రివిక్రమరావు కోరారు. ఇందుకు సంబంధించిన నివేదికను జిల్లా కలెక్టరుకు పంపాలన్నారు. గంగ జాతర కారణంగా స్థానిక జడ్పిటిసి విజయలక్ష్మి కూడా సమావేశానికి హాజరు కాలేదు. ఈ సమావేశానికి పంచాయతీ రాజ్ విస్తరణ అధికారి తరుణాక్ష రెడ్డి, సీనియర్ అసిస్టెంట్ నాగభూషణం, వెలుగు ఏపిఎం డాక్టర్ డాంగే యాదవ్, కోఆర్డినేటర్ శివకుమార్, హౌసింగ్ ఇంచార్జ్ ఏఈ భాను ప్రకాష్, మండల పరిషత్ ఏఐ ఇబ్రహీం ఖాన్, ఇరిగేషన్ ఏఈ ప్రభాకర్ రెడ్డి, దాసుకుప్పం పిహెచ్సి వైద్యాధికారి హర్షవర్ధన్, వైస్ ఎంపీపీ సరోజినీ, మండల పరిషత్ కోఆప్షన్ సభ్యురాలు మస్తానమ్మ, ఎంపీటీసీలు సెల్వి, బాలయ్య, పలువురు సర్పంచులు,సెక్రటరీలు తదితరులు పాల్గొన్నారు.

ప్రైవేటు విద్యా సంస్థల్లో ఫీజులు నియంత్రించండి

విశాలాంధ్ర-శ్రీకాళహస్తి: ప్రైవేటు విద్యా సంస్థల్లో ఫీజులు నియంత్రించాలని ఏఐఎస్ఎఫ్ తిరుపతి జిల్లా సహాయ కార్యదర్శి కోగిల మునిచందు విజ్ఞప్తి చేశారు. ఏఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో బుధవారం మండల విద్యాశాఖాధికారి అంబటి బాలయ్యను కలిసి వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా కోగిల మునిచందు మాట్లాడుతూ... ప్రైవేటు విద్యా సంస్థల వారు విద్యను వ్యాపారంగా మార్చేశారన్నారు. సామాన్య కుటుంబాలకు చెందిన విద్యార్థులు ప్రైవేటు పాఠశాలల్లో చదివే పరిస్థితి రోజు రోజుకూ కష్టంగా మారుతోందన్నారు. యూనిఫాం, పుస్తకాల పేరుతో వేలాది రూపాయలు వసూలు చేస్తున్నారన్నారు. ఈ వ్యాపారంపై కఠిన చర్యలు తీసుకోవాలన్నారు. లేదంటే ఏఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో ఆందోళన చేస్తామని మునిచందు హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ ఏరియా అధ్యక్షులు శివ, తేజ, సంతోష్, అభి, వేణు తదితరులు పాల్గొన్నారు.

14 నుండి విద్యార్థులకు ఆర్టీసీ బస్ పాసులు

విశాలాంధ్ర-శ్రీకాళహస్తి: విద్యార్థులకు ఈ నెల 14వ తేదీ శనివారం నుంచి ఆర్టీసీ సంస్థ కార్యాలయంలో బస్ పాసులు ఇవ్వనున్నట్లు శ్రీకాళహస్తి డిపో మేనేజరు టి.మునిచంద్రయ్య తెలిపారు. ఈ మేరకు ఆయన బుధవారం ఒక ప్రకటన విడుదల చేశారు. ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు 12, 13వ తేదీల్లో విద్యార్థులకు బస్ పాస్ లు ఇవ్వడం లేదన్నారు. బస్ పాస్ ల కోసం పదవ తరగతి కంటే పై చదువులు చదివే విద్యార్థులు .10 వ తరగతి మార్కుల జాబితా... ఆధార్ కార్డు.... ఫోటో... స్టడీ సర్టిఫికెట్ తీసుకురావాల న్నారు. ఇక 10వ తరగతి కంటే తక్కువ చదివే విద్యార్థులు... ఆధార్ కార్డు... ఫోటో... స్టడీ సర్టిఫికెట్ తీసుకు రావాల్సి ఉంటుందన్నారు. విద్యార్థులు ఇది గమనించి సహకరించాలని డిపో మేనేజరు మునిచంద్రయ్య విజ్ఞప్తి చేశారు.

విద్యార్థులు క్రీడల్లో రాణించాలి

విశాలాంధ్ర-గూడూరు: విద్యార్థులు క్రీడల్లో రాణించాలని ప్రగతి సేవా సంస్థ అధ్యక్షులు కడివేటి చంద్ర శేఖర్ పేర్కొన్నారు. బుధవారం ఎస్. కె.ఆర్ ప్రభుత్వ కళాశాలలో నేషనల్ సమ్మర్ క్యాంప్ స్పోర్ట్స్ ముగిసింది.క్రికెట్ వాలీబాల్ కోకో కబడ్డీ రన్నింగ్, యోగ, ఉచిత శిక్షణ ఇచ్చారు. ఈ ముగింపు కార్యక్రమంలో ప్రగతి సేవా సంస్థ అధ్యక్షులు కడివేటి చంద్రశేఖర్, పిడి నారాయణరాజు విచ్చేసి విన్నర్స్‌కి మెడల్స్, సర్టిఫికెట్లను అందచేశారు. ఈ సందర్భం గా ప్రగతి సేవా సంస్థ అధ్యక్షులు చంద్రశేఖర్ మాట్లాడుతూ క్రీడాకారులు రాష్ట్రస్థాయిలో, జాతీయస్థాయిలో రాణించాలన్నారు.

గోడపత్రికలు ఆవిష్కరణ

విశాలాంధ్ర-శ్రీకాళహస్తి: శ్రీకాళహస్తి నియోజకవర్గంలో శుక్రవారం కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర అధ్యక్షురాలు వైఎస్ షర్మిళారెడ్డి పర్యటించను న్నారు. ఈ నేపథ్యంలో బుధవారం అందుకు సంబంధించి గోడప్రతికలను డీసీసీ అధ్యక్షులు బాలగురవం బాబు, నియోజకవర్గ సమన్వయకర్త తలపా దామోదర్‌రెడ్డి పట్టణంలోని పార్టీ కార్యాలయంలో ఆవిష్కరించారు. వారు మాట్లాడుతూ ఈ కార్యక్రమానికి నాయకులు, కార్యకర్తలు, ప్రజలు పెద్దసంఖ్యలో పాల్గొనాలని కోరారు. ఈ కార్యక్రమంలో కలిందర్, శబరి రాజన్, గురుమూర్తి, సీతారాం, భాస్కర్‌యాదవ్, భాస్కర్‌రెడ్డి, చందు, ఆంటోని తదితరులు పాల్గొన్నారు.

బర్డ్ డైరెక్టర్ డాక్టర్ జగదీష్‌కు సన్మానం

విశాలాంధ్ర-శ్రీకాళహస్తి: బర్డ్ డైరెక్టరుగా ఇటీవల బాధ్యతలు చేపట్టిన డాక్టర్ జగదీష్ ను బుధవారం ఏపీ షెడ్యూల్డ్ కులాల సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షులు అంబేద్కర్ స్టార్ కృష్ణ ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఆయనకు శుభాకాంక్షలు తెలియజేశారు. బర్డ్ ఆస్పత్రిలో గతంలో లాగా ఉచిత ఓపీ ప్రవేశ పెట్టాలని... ఐదు వందల పడకలుగా అప్ గ్రేడ్ చేయాలని... శాశ్వత ఉద్యోగ నియామకాలు చేపట్టాలని... బడుగు బలహీన వర్గాల ప్రజలకు విస్తృతంగా సేవలందించాలని డాక్టర్ జగదీష్‌కు విన్నవించారు. ఇందుకు ఆయన సానుకూలంగా స్పందించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ గోపి, డాక్టర్ ప్రసాద్ రావు, తిరుపతి అంబేద్కర్ భవన్ చైర్మన్ పరమశివన్, కె.మురళి, ఐఆర్ఎస్ పుష్పరాజ్, ధనశేఖర్, గోపి తదితరులు పాల్గొన్నారు.

తిరుపతి జిల్లాలో ఇద్దరు ఎస్ఐలపై వేటు

విశాలాంధ్ర-వెంకటగిరి: తిరుపతి జిల్లాలో దారితప్పిన అధికారులపై ఎస్పీ హర్షవర్ధన్ రాజు కొరడా ఝుళిపించారు. పలు అవినీతి ఆరోపణలు ఎదుర్కొంటున్న పాకాల ఎస్ఐ సంజీవ రాయుడు, వెంకటగిరి ఎస్ఐ సుబ్బారావును బాధ్యతల నుంచి తప్పించారు. వారిని వీఆర్ కు బదిలీ చేస్తూ ఉత్తర్వులు జారీ చేశారు. ఇంటెలిజెన్స్, నివేదికల ఆధారంగా మరికొందరిపై వేటుకు సిద్ధమైనట్లు సమాచారం.

బదిలీపై వెళ్తున్న వ్యవసాయాధికారికి సన్మానం

విశాలాంధ్ర-బుచ్చినాయుడు కండ్రిగ: మండల కేంద్రంలోని వ్యవసాయ కార్యాలయంలో వ్యవసాయ అధికారిగా పనిచేస్తున్న భారతి బుధవారం బదిలీ అయ్యారు. ఈమే ఆరు సంవత్సరాలుగా మండలంలోని రైతులకు వ్యవసాయ సూచనలు, సలహాలు అందిస్తూ రైతులను వ్యవసాయంపై ఆసక్తి కలిగే విధంగా అవగాహన కల్పించేవారు. ముఖ్యంగా యాంత్రికరణ వ్యవసాయంపై రైతుల్లో అవగాహన కల్పించడంతో ఆసక్తి కలిగే విధంగా వ్యవసాయంపై పురికొల్పారు ఆమె చేసిన సేవలకు గారు, రైతులు, వ్యవసాయ సిబ్బంది, ఘనంగా సత్కరించారు. వక్తలు ఆమె సేవలు గురించి కొరియాడారు. ఈమె నాగలాపురం వ్యవసాయ అధికారిగా బదిలీపై వెళ్లారు. బి ఎన్ కండ్రిగ పంచాయతీ ఉప సర్పంచ్ కేయం రాజా, సిబ్బంది పాల్గొన్నారు.

గరుడ వాహనంపై శ్రీవేంకటేశ్వరుడు

విశాలాంధ్ర-గూడూరు: గూడూరు పట్టణంలోని శ్రీ ప్రసన్నవేంకటేశ్వరస్వామి దేవస్థానంలో శ్రీ వేంకటేశ్వరునీ వార్షిక బ్రహ్మోత్సవాల్లో భాగంగా గరుడవాహనంపై ప్రసన్న వెంకటేశ్వరుడు భక్తులకు దర్శనమిచ్చారు. ఆలయ అర్చకులు ఘనంగా, అత్యంత వైభవంగా గరుడోత్సవ వేడుకల్ని నిర్వహించారు. ఉభయకర్తలుగా సోమినేని పెంచలనాయుడు-వసంతమ్మ, ప్రసాద్-అనూష, నిధీష్‌లు వ్యవహరించారు. తెలుగుదేశం పార్టీ గూడూరు నియోజకవర్గ ముఖ్య నాయకులు, పెంచలకోన పెనుశిల దేవస్థానం ట్రస్టు బోర్డు మాజీ అధ్యక్షులు తానంకి నానాజీ తదితరులు స్వామి వారిని దర్శించుకున్నారు. ఉత్సవకమిటీ సభ్యులు, శ్రీకంటి రామమోహన్ రావు, ఆలయ కార్యనిర్వహణాధికారి ముసునూరి రవిక్రిష్ణ భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలుగకుండా తమ సిబ్బంది సహకారంతో అన్ని చర్యలు తీసుకున్నారు.

మామిడికి గిట్టుబాటు ధరలు వచ్చేలా చర్యలు చేపట్టాలి

విశాలాంధ్ర-పాకాల: మామిడి పంటకు ప్రభుత్వం ప్రకటించిన గిట్టుబాటు ధరలు అందేలా తగు చర్యలు చేపట్టాలని మామిడి రైతులు ఆర్డీవో రామ్మోహన్ కు విన్నవించారు. ప్రభుత్వం ప్రకటించిన విధంగా గుజ్జుఫ్యాక్టరీ యాజమాన్యం తణుకు ఎనిమిది వేల రూపాయలు చెల్లించేలా చూడాలన్నారు.లేక పోతే వారి లైసెన్స్ రద్దు చేయాలనికోరారు. ప్రభుత్వం ప్రకటించినట్లు గుజ్జు ఫ్యాక్టరీ యాజమాన్యం ఎనిమిది రూపాయలు ప్రభుత్వ నాలుగు రూపాయలు కలిపి టన్నుకు 12000 రైతుకు చెల్లించాలని అయితే మూడు రోజుల నుంచి అన్నిచోట్ల ఐదు రూపాయలు ,ఆరు రూపాయలకు మాత్రమే కొనుగోలు చేస్తున్నారని ఆర్డీవో దృష్టికి తీసుకువచ్చారు. ఫ్యాక్టరీలు ఎనిమిది రూపాయలు చెల్లించని పక్షంలో వారి లైసెన్సులు రద్దు చేయాలని, బ్లాక్ లిస్టులో పెట్టడం వంటి కఠిన చర్యలు చేపట్టాలన్నారు.దామలచెరువు ర్యాంపులవద్ద నాలుగు నుంచి ఐదు రూపాయలు మాత్రమే కొనుగోలు చేస్తున్నారని రైతులు వాపోయారు. ఎకరాకు సుమారు 15000 రూపాయలు ఖర్చు అవుతుంటే టన్ను 15000 ఇస్తే గిట్టుబాటు అవుతుందని ప్రభుత్వం 12000 ప్రకటిస్తే సరేనని సర్దుకున్నారు కానీ ఫ్యాక్టరీ యాజమాన్యం రైతులకి అన్యాయం చేసి తాము లాభాలు గడించాలనే దురుద్దేశంతో నేడు అయిదు రూపాయలకు మాత్రమే కొంటూ కుయుక్తులు పన్నుతోందన్నారు. కలెక్టర్ వెంటనే వీరి లైసెన్స్ లను రద్దుచేసి ఫ్యాక్టరీలో ఉన్న గుజ్జుతో సహా స్వాధీన పరచుకోవాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో రైతు సంఘం నాయకులు హేమలత, భారతి, సుగుణ, పురుషోత్తం నాయుడు, రఘుపతి నాయుడు, కృష్ణమూర్తి, రఘునాయుడు, పురుషోత్తం నాయుడు, హనుమంతరావు, మనోహర్ రెడ్డి, విశ్వనాథరెడ్డి, తులసి రామ్ రెడ్డి, జనార్ధన్ తదితరులు పాల్గొన్నారు.

సిసి రోడ్లు ప్రారంభించిన కురుగొండ్ల

విశాలాంధ్ర-వెంకటగిరి: వెంకటగిరి మండలంలోని పెట్లూరు, మొగల్లగుంట, పంజాం, గ్రామపంచాయతీలోని నూతనముగా నిర్మించిన సిసి రోడ్లను వెంకటగిరి శాసనసభ్యులు కురుగొండ్ల రామకృష్ణ ప్రారంభించారు. అలాగే అగ్రికల్చర్ డిపార్ట్మెంట్ వారిచే వ్యవసాయ యాంత్రీకరణ పథకం ద్వారా నూతన డ్రోన్లను వెంకటగిరి శాసనసభ్యులు కురుగొండ్ల రామకృష్ణ పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మండల ప్రజాపరిషత్ అధ్యక్షురాలు, వెంకటగిరి మండల పార్టీ అధ్యక్షులు, డక్కిలి మండల పార్టీ అధ్యక్షులు, స్థానిక గ్రామ నాయకులు, అధికారులు, అనధికారులు, పోలీస్ సిబ్బంది, తెలుగుదేశం, జనసేన, బీజేపీ, నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

మామిడిని దిగుమతి చేసుకోవాలి: తహసిల్దార్ శ్రీదేవి

విశాలాంధ్ర-బుచ్చినాయుడు కండ్రిగ: కూటమి ప్రభుత్వ ఆదేశాల మేరకు సబ్సిడీ కింద అందిస్తున్న తోతపూరి మామిడికాయలను రైతు లకు ఉపయోగపడే విధం గా కంపెనీ వారు దిగు మతి చేసుకోవాలని తహ సిల్దార్ శ్రీదేవి యాజమా న్యంతో మాట్లాడింది. మండలంలోని గాజులు పెళ్లూరు గ్రామం వద్ద ఉన్న రాసా ఫుడ్స్ ప్రైవేట్ లిమిటెడ్ పరిశ్రమ వద్దకు బుధవారం రెవెన్యూ సిబ్బందితో తహసిల్దార్ శ్రీదేవి పరిశ్రమ ప్రాంతాలను పరిశీలించారు. రాష్ట్ర ప్రభుత్వం మామిడి రైతులు పండించిన మామిడి పంటకు సబ్సిడీ కింద లబ్ధి చేకూరే విధంగా పరిశ్రమలకు దిగుమతి అనుసంధానం చేసింది. ఈ సందర్భంగా కంపెనీ యాజమాన్యంతో తహసిల్దార్ శ్రీదేవి మాట్లాడుతూ ఉమ్మడి చిత్తూరు జిల్లా దామలచెరువు, రైల్వే కోడూరు నుంచి సుమారు 9 లారీల మామిడి పంట తోతపూరి మామిడి రకం పరిశ్రమకు వచ్చాయి. రాష్ట్ర ప్రభుత్వం రైతులకు కేజీ 12 రూపాయలు ప్రభుత్వ రేటు నిర్ణయించడం జరిగింది. వారు కంపెనీ వారితో మాట్లాడి రైతులకు కూడా పంట దిగుమతి చేసుకోవాలని కోరారు. అనంతరం దూరం నుంచి మామిడి లారీలతో వచ్చిన డ్రైవర్లతో వివరాలు అడిగి తెలుసుకున్నారు. పరిశ్రమ పరిసరాలను పరిపూర్ణంగా పరిశీలించారు. పరిశ్రమ పనితీరుపై కార్మికులతో వివరాలు అడిగి తెలుసుకున్నారు. రెవెన్యూ సిబ్బంది రెవెన్యూ ఇన్స్పెక్టర్ మించల నల్లయ్య, తదితరులు పాల్గొన్నారు.

సచివాలయ సిబ్బందిపై కొరవడిన జిల్లా అధికారుల పర్యవేక్షణ

- సిబ్బంది విధులలో లేకపోవడంతో ఇబ్బందులు పడుతున్న ప్రజలు
- కొత్త ఉద్యోగాల వేటలో ఉన్నారంటూ పలువురి ఆరోపణ
- సచివాలయాల చుట్టూ ప్రదక్షిణలు చేస్తున్న ప్రజలు

విశాలాంధ్ర-బైరెడ్డిపల్లి: బైరెడ్డిపల్లి మండలంలో ఏ సచివాలయం చూసినా ఖాళీగా కనిపిస్తున్నది. దీనికి ప్రధాన కారణం సచివాలయ సిబ్బంది డీఎస్సీ పరీక్షల నిమిత్తం మరియు కొత్తగా నోటిఫికేషన్ పడినటువంటి ఉద్యోగాల వేట కోసం ఇతర పోటీ పరీక్షల నిమిత్తమై నెలల పొడవునా సెలవులు పెట్టడమే ప్రధాన కారణంగా తెలుస్తున్నది. ఈ కారణం చేత మండలంలోని రైతులు రేషన్ కార్డులలో కొత్తగా చేరవలసిన వాళ్లు, మార్పులు చేర్పులు చేయవలసిన వాళ్ళు, ఇబ్బంది పడుతున్నారు. కొంతమంది మండల కేంద్రంలో వ్యవసాయంలో నష్టం వచ్చి వేరే ప్రాంతాలకు వలస వెళ్లిన వాళ్లు కూడా రేషన్ కార్డుల మార్పులు చేర్పుల విషయమై మండల కేంద్రానికి వస్తున్నారు. వారాల పొడుగునా వీరిపనులు కావడం లేదు. ఒక్కోసారి అక్కడున్నటువంటి కంప్యూటర్లు చెడిపోతాయి, వేలిముద్రలు పెట్టే పరికరాలు కూడా సరిగా ఉండవు, ఉన్నవి కూడా చాలవు ఇటువంటి విపత్కర పరిస్థితులలో సచివాలయం చుట్టూ తిరిగి విసిగి వేసారి పోతున్నారు. వచ్చినవారు చేస్తున్న కూలీపనో చిన్నపాటి ఉద్యోగమో కూడా ఊడిపోతుందని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ప్రభుత్వ ఉద్యోగులకు సెలవులు మంజూరు చేసేటప్పుడు సవాలక్ష ప్రశ్నలు సంధించే ఉన్నతాధికారులు, జిల్లా స్థాయి అధికారులు నెల రెండు నెలల పాటు సెలవులను ఏ విధంగా మంజూరు చేస్తారు, దీనికి ఏమైనా చేతివాటం వల్ల ఈ సెలవులను మంజూరు చేస్తున్నారాఅనే అనుమానాలు ప్రజల్లో కలుగుతు న్నాయి. చేస్తున్న ఉద్యోగాలు కాక పెద్ద ఉద్యోగాల కోసం పోటీ పరీక్షలు రాయదలచిన వారు, వారు చేస్తున్న ఉద్యోగాలు సెలవుల్లో వెళ్ళినట్లయితే ఆ పని చేయడానికి ప్రత్యామ్నాయంగా ఎవరుంటారనే విషయాన్ని గుర్తించాలి, సచివాలయాల్లో ఇంజనీర్లు, సచివాలయ పోలీసు,సచివాలయంలో కంప్యూటర్ వర్క్ చేసేవారు, సచివాలయంలో ఇతర పనులు చేయడానికి ఉద్యోగులు ఉంటారు. కంప్యూటర్ పని ఎక్కువగా ఉంటుంది కంప్యూటర్ పని చేసేటటు వంటి టెక్నికల్ అసిస్టెంట్ సెలవులో వెళితే ఆ పని ఎవరు చేస్తారు తక్కిన వాళ్లకు కంప్యూటర్ పని రాదు నెలల పొడవునా పనులు ఆగిపోతు న్నాయి, సెలవుల్లో వెళ్లకుండా సచివాలయాల్లో ఉన్నటువంటి ఒకరు ఇద్దరు ఉద్యోగులు పని భారం ఎక్కువై పని అంతా తన తల మీద పడినట్లు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.పెద్ద ఉద్యోగాల్లో చేరడం తప్పులేదు కానీ ప్రజలకు ఇబ్బందికరంగా సచివాల యాల్లో పనులు ఆలస్యం కావడం వల్ల ప్రజలు అనేక ఇబ్బందులు పడతారనే విషయాన్ని కూడా గుర్తెరగాలి. ఒక పేదవాడు ఒకరోజు పనికి వెళ్ళక పోతే వాడి ఇంట్లో పస్తులు ఉండాల్సిందే. పని పాట వదిలేసి సచివాలయం చుట్టూ తిరుగుతూ ఉంటే ఇది ఎలా సాధ్యమవుతుంది. ఇప్పటికైనా జిల్లా స్థాయి అధికారులు దీనిపై దృష్టి సారించి మండలంలో, క్షేత్రస్థాయిలో ఎంతమంది ఉద్యోగులు సెలవులలో వెళ్లారు. ఏ విధమైన సెలవులు మంజూరు చేశారు. ఈ మంజూరు చేసిన విధానం సరి అయినదేనా కాదా, అనే విషయాన్ని తెలుసుకోవలసినదిగా మండల ప్రజలు కోరుకుంటున్నారు.

బిటి రోడ్డు నిర్మాణానికి శంకుస్థాపన

విశాలాంధ్ర-రేణిగుంట: రేణిగుంట మండలం గాజుల మన్యం నుండి తిరుచానూరు పూడి వెళ్ళు బిటి రోడ్డు కోటి 17 లక్షల రూపాయల నిధులతో బుధవారం మధ్యాహ్నం ఎమ్మెల్యే బొజ్జల సుధీర్ రెడ్డి కొబ్బరికాయ కొట్టి శంకుస్థాపన చేశారు. ముందుగా ఎమ్మెల్యేకు పార్టీ నాయకులు, కార్యకర్తలు పూల మాలవేసి శాలువతో సత్కరించారు. ఆయన మాట్లాడుతూ గత ప్రభుత్వంలో ఎక్కడపడితే అక్కడ భూములను కబ్జాలు చేశారని ఈ ప్రభుత్వంలో అలా చేస్తే మా నాయకులు ఒక్క మెసేజ్ చస్తే వారిపై కటిన చర్యలు తీసుకుంటామని చెప్పారు. గడిచిన ఒక సంవత్సర కాలంలోనే శ్రీకాళహస్తి నియోజకవర్గం లో అనేక అభివృద్ధి పనులు చేసామన్నారు. రాబోవు వర్షాకాలం ను దృష్టిలో పెట్టుకొని రేణిగుంట లోని వసుంధర నగర్, భగత్ సింగ్ కాలనీలకు ఎటువంటి వరద నీరు రోడ్లపైకి రాకుండా చేస్తామని హామీ ఇచ్చారు. అలాగే రేణిగుంట మండలంలోని అనేక చోట్ల సిసి రోడ్లు, మురికి కాలువ నిర్మాణంలో పారిశుద్ధ్య పనులు కూడా త్వరలో చేపడతామన్నారు. తుడా చైర్మన్ తో భేటీ అయి రేణిగుంట పట్టణాన్ని మరింత అభివృద్ధి చేస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల టిడిపి అధ్యక్షులు ముణి చంద్రారెడ్డి, నాయకులు నీలకంతారెడ్డి, సుబ్రహ్మణ్యం రెడ్డి, మునుస్వామి నాయుడు కార్యకర్తలు పాల్గొన్నారు.

29న ఏఐటీయుసి వెంకటగిరి నియోజకవర్గ మహాసభల జయప్రదంకై సన్నాహక సమావేశం

విశాలాంధ్ర-వెంకటగిరి: ఏఐటీయుసి వెంకటగిరి నియోజక వర్గ మహాసభలు ఈనెల 29వ తేదీన వెంకటగిరిలో జరుగుతుంది. ఈ మహాసభల సన్నాహక సమావేశాన్ని వెంకటగిరిలో నిర్వహించడం జరిగింది. ఈ మహాసభకు ముఖ్య అతిథులుగా ఏఐటీయుసి జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు చంద్రశేఖర్ రెడ్డి కే.రాధాకృష్ణులు హాజరై ప్రసంగించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్రంలో కూ టమి ప్రభుత్వం దేశంలో బిజెపి నాయకత్వం లోని నరేంద్ర మోడీ ప్రభుత్వం కార్మిక వ్యతిరేక విధానాలను శరవేగంగా అమలుపరుస్తున్నారని బ్రిటిష్ కాలం నుండి పోరాడి సాధించుకున్న44 కార్మిక చట్టాలను నాలుగు లేబర్ కోడ్ లుగా విభజించి కార్మికులను పట్టు బానిసలు చేసే ప్రయత్నం చేస్తున్నారని అలాగే ఎనిమిది గంటల పని విధానం ఎత్తివేసి అవసరం కొద్దీ ఎన్ని గంటల నా పని చేయించుకోవచ్చు అనే విధంగా రాష్ట్ర ప్రభుత్వం మొన్న జరిగిన క్యాబినెట్‌లో సవరణ చేయడం చాలా దుర్మార్గమని సంగం పెట్టు కునే హక్కు కోల్పోతుందని ఉద్యోగ భద్రత లేకుండా పోతుందని రాజకీయ వేదింపులు మరియు ఎక్కువ అవుతాయని అందుకు జూలై 9 వ తేదీన జరిగే సార్వత్రిక సమ్మెలో యావత్తు కార్మిక వర్గాన్ని కదిలించి పెద్ద ఎత్తున కార్మిక వర్గం రోడ్లపైకి రావాలని అందులో ఏ ఐ టి యు సి ప్రముఖ పాత్ర దేశవ్యాప్తంగా పోషిస్తుందని వారు అన్నారు అనంతరం వెంకటగిరి సిపిఐ నియోజకవర్గ కార్యదర్శి పల్లెపాటి బాలకృష్ణయ్య మాట్లాడుతూ అందుకోసం జూలై 9వ తేదీన జరిగే సార్వత్రిక సమ్మె విజయవంతం చేయడం ద్వారా కార్మిక వర్గం రోడ్లపైకి వచ్చి నిరసన తెలియజేయడం ద్వారా కేంద్రంలో నరేంద్ర మోడీ ప్రభుత్వానికి విస్తృత ప్రచారం చేపట్టాలని కార్మిక వర్గాన్ని కదిలించాలని అలాగే ఈనెల 29వ తేదీన వెంకటగిరి నియోజకవర్గ మహాసభలు ఘనంగా నిర్వహించా అందుకోసం అన్ని సంఘాలను కలిపి ఐక్యత సాధించి అందరూ హాజరయ్యే విధంగా కృషి జరగాలని అందుకు ఏఐటీయూసీ నాయకత్వం సర్వ శక్తులు ఉండి పనిచేయాలి అని సమావేశం తీర్మానించింది నాయుడు ఈ సమావేశానికి ఏఐటియుసి జిల్లా సహాయ కార్యదర్శి జాన్ అధ్యక్షత వహించగా ఈ కార్యక్రమంలో. ఏఐటీయూసీ నియోజకవర్గ నాయకులు సిపిఐ టౌన్ సెక్రెటరీ శివ వీధివిక్రధార సంఘం నాయకులు మునీంద్ర.... మున్సిపల్ కార్మిక నాయకులు. నాగేశ్వరరావు, సుబ్రహ్మణ్యం. శ్రీనివాసులు, చంగల్ రైలు తదితరులు పాల్గొన్నారు.

విధ్వంసం నుంచి అభివృద్ధి వైపు రాష్ట్రం నడుస్తోంది

- ఏడాది కూటమి పాలనలో సంక్షేమం, అభివృద్ధి

- ఎమ్మెల్యే గురజాల జగన్ మోహన్

విశాలాంధ్ర-చిత్తూరు: రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన ఏడాదిలోనే చరిత్రలో నిలిచిపోయేలా హామీలను అమలు చేస్తూ,సంక్షేమం, అభివృద్ధితో ముందుకు సాగుతోందని, విజన్ కలిగిన నాయకుడు, ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు సారధ్యంలో ఆంధ్రప్రదేశ్ దేశంలోనే నెంబర్ వన్ రాష్ట్రంగా అభివృద్ధి పథంలో నడుస్తున్నట్లు చిత్తూరు ఎమ్మెల్యే గురజాల జగన్ మోహన్ చెప్పారు. గురువారంతో రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం ఏడాది పాలన పూర్తి చేసుకోనున్న నేపథ్యంలో బుధవారం ఎమ్మెల్యే మాట్లాడారు. ఐదేళ్ల వైకాపా విధ్వంసకర పాలన నుంచి మంచిని కోరుతూ కూటమి ప్రభుత్వానికి రాష్ట్ర ప్రజలు గొప్ప విజయాన్ని అందించారని, రాష్ట్ర ప్రజలు పెట్టుకున్న నమ్మకాన్ని నిజం చేస్తూ కూటమి ప్రభుత్వం ప్రజల సంక్షేమం, అభివృద్ధి కోసం పనిచేస్తుందన్నారు. ఆర్థిక ఇబ్బందులు ఉన్నా ఇచ్చిన హామీలను మొదటి ఏడాదిలోని చాలా వరకు అమలు చేశామన్నారు. మొదటి నెలలోనే పింఛన్లను పెంచి ఇవ్వడంతో పాటు, అన్నా క్యాంటీన్ ఏర్పాటు చేయడం, మెగా డీఎస్సీ ప్రకటన, ల్యాండ్ టైటిలింగ్ చట్టాన్ని రద్దు చేయడం, చెత్త పన్ను రద్దు చేయడం జరిగిందన్నారు. ఉచిత ఇసుక విధానం, దీపం.2.0 పథకాన్ని విజయవంతంగా అమలు చేస్తున్నట్లు చెప్పారు. తల్లికి వందనం అమలు చేయడంతో పాటు అన్నదాత సుఖీభవ నిధులు జమ చేయడం జరుగుతుందన్నారు. ఆగస్టు 15 నుండి మహిళలకు ఉచిత ఆర్టీసీ బస్సు ప్రయాణం అమలు చేస్తున్నట్లు ముఖ్యమంత్రి ఇదివరకే ప్రకటించారని చెప్పారు. గత వైకాపా పాలనలో గుంతలమైన రహదారులను బాగు చేసేందుకు ప్రభుత్వం మొదటి ఏడాదిలోనే రూ.1,200 కోట్లు వ్యయం చేసి 20,000 కిలోమీటర్లు బాగు చేసిందన్నారు. గ్రామపంచాయతీలో అభివృద్ధి పనులు ఊపందుకున్నాయని.. వైకాపా ఐదేళ్లలో చేసిన అభివృద్ధి కంటే కూటమి ప్రభుత్వం ఏడాది కాలంలో ఎక్కువగా చేసిందన్నారు. చిత్తూరునియోజకవర్గానికి సంబంధించి మొదటి ఏడాదిలో రూ.55 కోట్లతో అభివృద్ధి పనులు చేపట్టినట్లు ఎమ్మెల్యే వివరించారు. మౌలిక సదుపాయాల కల్పన, ప్రజా అవసరాలకు అధిక ప్రాధాన్యత ఇస్తున్నట్లు చెప్పారు. చిత్తూరు నియోజకవర్గంలో యూనివర్సిటీ స్థాపన, ఇండస్ట్రియల్ కారిడార్ ఏర్పాటు, స్కిల్ డెవలప్మెంట్ కేంద్రం, అడవిపల్లె రిజర్వాయర్ నుండి చిత్తూరు నగరానికి నీటిని తేవడం వంటి పనులు వేగంగా జరుగుతున్నా యన్నారు. రానున్న నాలుగేళ్లలో అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను మరింత ముందుకు తీసుకెళ్లి, ప్రజలకు మంచి పాలన అందిస్తామన్నారు.

గోవింద ధామం పనులు పరిశీలన

విశాలాంధ్ర-చంద్రగిరి: ఎమ్మెల్యే పులివర్తి నాని కైలాస ధామం (గోవింద ధామం) నిర్మాణ పనులను బుధవారం పరిశీలించారు. కైలాస ధామం మీదుగా వచ్చే నీటిని కల్వర్టు ద్వారా మళ్లించేందుకు చర్యలు తీసుకోవాలని సూచించారు. పట్టణ అభివృద్ధి కమిటీ సభ్యులతో మాట్లాడి పనుల వివరాలు అడిగి తెలుసుకున్నారు. త్వరగా పనులు పూర్తి చేయాలని కమిటీ సభ్యులకు ఆదేశించారు. చిన్న పెద్ద అనే తారతమ్యం లేకుండా పార్టీలకు అతీతంగా అభివృద్ధిలో ప్రతి ఒక్కరూ భాగస్వామ్యం కావాలని పిలుపునిచ్చారు. కైలాస ధామం నిర్మాణానికి సంబంధించి దాతలతో మాట్లాడి వివరాలు సేకరించాలని కమిటీ సభ్యులకు తెలిపారు. ఈ కార్యక్రమంలో గోవిందనామ కమిటీ అధ్యక్షులు వీరంగారి రమేష్ రెడ్డి, కమిటీ సభ్యులు, నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

ఘనంగా తాటిపర్తి రవీంద్రనాథ్‌రెడ్డి జన్మదిన వేడుకలు

విశాలాంధ్ర - శ్రీకాళహస్తి: శ్రీకాళహస్తి మండలం ఊరం దూరులో ఎమ్మెల్యే బొజ్జల వెంకట సుధీర్ రెడ్డి ఆధ్వర్యంలో టీడీపీ తిరుపతి పార్లమెంటు కార్యదర్శి తాటిపర్తి రవీంద్రనాథ్‌రెడ్డి జన్మ దిన వేడుకలను బుధవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడు తూ పార్టీ ఆవిర్భావం నుంచి రవీంద్రనాథ్ రెడ్డి కుటుంబం ఎంతో కష్టపడ్డారన్నారు. రవీంద్ర నాథ్ రెడ్డిని శాలువాతో సత్కరించి పుష్పగుచ్ఛాలు అందజేసి జన్మదిన శుభాకాంక్షలు ఎమ్మెల్యే తెలియజేశారు. అనంతరం మండల నాయకులు ఆయనకు పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు బత్తిరెడ్డి, పాపిరెడ్డి, పట్టణాధ్యకుడు విజయకుమార్, తొట్టంబేడు మండలాధ్యకుడు రావిళ్ల మునిరాజానాయుడు, కన్నలి ప్రతాప్‌రెడ్డి, నాగమల్లి దుర్గాప్రసాద్, జయచంద్రనాయుడు తదితరులు పాల్గొన్నారు.

సీఎం రిలీఫ్ ఫండ్ పంపిణీ చేసిన కురుగొండ్ల

విశాలాంధ్ర-వెంకటగిరి: 14 మందికి 21లక్షల 78 వేల 592 రూపాయల సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను వెంకటగిరి ఎమ్మెల్యే కురుగొండ్ల రామకృష్ణ పంపిణీ చేశారు. అనారోగ్యంతో బాధపడుతూ వివిధ ఆసుపత్రులలో చికిత్స పొందిన వెంకటగిరి నియోజకవర్గంలోని పలువురు పేదలకు ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా మంజూరైన 14 మందికి చెక్కులను ఎమ్మెల్యే పంపిణీ చేశారు.

సత్యవేడులో ప్రారంభమైన గంగజాతర

కన్నులపండువగా పురవీధుల్లో అమ్మవారి ఊరేగింపు

విశాలాంధ్ర-సత్యవేడు: సత్యవేడు పట్టణంలో అంగరంగ వైభవంగా గంగజాతర ప్రారంభమయ్యాయి. ఇందులో భాగంగా తొలిరోజు బుధవారం రాత్రి దాదాపు 9 గంటల సమయంలో నేతాజీ రోడ్డు చాకలి వారి ఇంటి నుంచి మంగళ వాయిద్యాలు, టపాకాయల మోతలు, యువకుల కేరింతలు మధ్య గంగమ్మ ఊరేగింపు ప్రారంభించారు. అంతకుమునుపు శ్రీకాళహస్తి మార్గంలోని అచ్చల మఠానికి సమీపంలోని అమ్మగారు ఇళ్లయిన కుమ్మరి వారి ఇంట్లో బంకమట్టితో అమ్మవారి ప్రతిమ రూపుదిద్దుకుంది. అక్కడ నుంచి బుధవారం రాత్రి 7 గంటల సమయంలో మంగళ వాయిద్యాలు మధ్య అమ్మవారి ప్రతిమను జాతర నిర్వాహకులు అడ్వకేట్ గోపీనాథ్,సోము శెట్టి, ప్రసాద్, రాజేష్, మురళి, సదమయ్య, విజయానంద, కోదండం తదితరుల సమక్షంలో అత్తగారు ఇల్లయినా నేతాజీ రోడ్లోని చాకలి వారింటికి తీసుకొచ్చారు. అనంతరం అమ్మవారి ప్రతిమకు వివిధ పుష్పాలతో, నెక్లెస్, చైను, ముక్కుపుడగ, వడ్డాణాలు వంటి వివిధ బంగారు ఆభరణాలను తొడిగారు. అనంతరం డప్పు వాయిదాల మధ్య అమ్మవారు ఊరేగింపు మొదలయ్యాయి. సాంప్రదాయ సిద్ధంగా చాకలవారు అమ్మవారిని తలపై పెట్టుకుని విద్యుత్ దీపాలు ముందుకు సాగుతుండగా అమ్మవారు పురవీధుల్లో ఊరేగుతూ భక్తులకు దర్శనం భాగ్యం కలిగించారు. ఈ నేపథ్యంలో నేతాజీ రోడ్డు,గాంధీ రోడ్డు భక్తులతో కిటకిటలాడింది. అమ్మవారు ఊరేగింపుకు ముందు మహిళలు ప్రతి ఇంట ముంగిట్లో కల్లాపు చల్లి ముగ్గులు వేశారు. పట్టణంలో బుధవారం రాత్రి ప్రారంభమైన అమ్మవారు ఊరేగింపు మర్నాడు గురువారం ఉదయం గాంధీ రోడ్ లోనే గంగ మిట్ట వద్ద ప్రత్యేకంగా వేసిన చలువ పందుల్లో కొలువుతీరింది. అమ్మవారు ఊరేగింపు సందర్భంగా ప్రతి ఇంట గంగమ్మకు భక్తులు కర్పూర నీరాజనాలతో కొబ్బరికాయలు కొట్టి దర్శనం చేసుకున్నారు. అమ్మవారు ఊరేగింపును పురస్కరించుకొని పుత్తూరు డిఎస్పి రవికుమార్ సూచన మేరకు స్థానిక సీఐ మురళినాయుడు, ఎస్సై రామస్వామి పర్యవేక్షణలో అమ్మవారి ఊరేగింపు కొనసాగింది. ఎటువంటి అవాంఛనీయ సంఘటన చోటు చేసుకోకుండా దాదాపు రెండు వందల మంది పోలీస్ సిబ్బందితో పటిష్టమైన బందోబస్తు ఏర్పాటు చేయడంతో గంగమ్మ ఊరేగింపు ప్రశాంత వాతావరణంలో సాగింది.

కూటమి ప్రభుత్వంతో అభివృద్ధి పరుగులు

ఎమ్మెల్యే బొజ్జల వెంకట సుధీర్ రెడ్డి

విశాలాంధ్ర - శ్రీకాళహస్తి: కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత అభివృద్ధి పరుగులుపెడుతోందని శ్రీకాళహస్తి ఎమ్మెల్యే బొజ్జల వెంకట సుధీర్‌రెడ్డి అన్నారు. శ్రీకాళహస్తి నుంచి శెనగలమిట్ట మీదుగా కాసరం వరకు రూ. 1.50కోట్ల వ్యయంతో నిర్మించిన రోడ్డును బుధవారం ఎమ్మెల్యే ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత వైసీపీ ప్రభుత్వం అభివృద్ధి అన్నమాటనే విస్మరించిందన్నారు. దీంతో నియోజకవర్గంలో అభివృద్ధి ఊసే లేకుండా పోయిందన్నారు. గత టీడీపీ ప్రభుత్వ హయాంలో వేసిన రోడ్లు మాత్రమే కనిపించేవన్నారు. వైసీపీ హయాంలో తట్టెడు మట్టిని కూడా రోడ్లకు పోసిన పాపాన పోలేదన్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి రావడంతో సీఎం చంద్రబాబునాయుడు, డిప్యూటీసీఎం పవన్ కల్యాణ్, మంత్రి నారా లోకేష్ అభివృద్ధి, సంక్షేమం రెండు కళ్లుగా భావించారన్నారు. ఇక నియోజకవర్గంలో శ్రీకాళహస్తి నుంచి కాసరం రోడ్డు అధ్వాన స్థితిలో ఉండేదన్నారు.ప్రజలు ఈ మార్గాన వెళ్లడానికి తీవ్ర ఇబ్బందులు పడేవారన్నారు. రూ. 1.50కోట్లతో రోడ్డు నిర్మాణం పూర్తి చేయడంతో ఈ మార్గంలో రోడ్డుకు మహర్దశపట్టిందన్నారు. రానున్న రోజుల్లో మరన్ని అభివృద్ధి పనులకు శ్రీకారం చుట్టనున్నట్లు ఆయనతెలిపారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు చెంచయ్యనాయుడు, రవిళ్లమునిరాజానాయుడు, గాలి మురళీనాయుడు, రవీంద్రనాథ్ రెడ్డి, వెంకటాచలం, కృష్ణ యాదవ్, తదితరులు పాల్గొన్నారు.

అక్రమంగా తరలిస్తున్న గోవుల పట్టివేత

విశాలాంధ్ర - సోమల : గోవులను అక్రమంగా నాలుగు కంటైనర్‌లో కబేళాలకు తరలిస్తుండగా పుంగనూరు బీజేపీ ఇన్చార్జి మదన్మోహన్ బాబు మరియు హిందూ సంఘాల సభ్యులు పట్టుకొని సోమల పోలీసులకు సమాచారం అందించారు. ఈ ఘటన సోమల మండలం లోని ఇరికిపెంట దగ్గర సోమల పోలీస్‌స్టేషన్ పరిధిలో బుధవారం చోటుచేసుకుంది. కేరళకు నాలుగు కంటైనర్‌లో అక్రమంగా తరలిస్తుండగా పట్టుకు న్నారు. గోవులను కంటైనర్ నుంచి సోమల టమోటో మార్కెట్ యార్డులో క్రిందకు దించడం జరిగింది,. అనంతరం గోవులను తరలిస్తున్న వారిపై స్థానిక పోలీస్‌స్టేషన్ లో కంప్లైంట్ ఇవ్వడం జరిగింది.

మామిడి రైతులను రోడ్డెక్కే స్థితి రానీయకండి

జిల్లా కలెక్టర్ కు మామిడి రైతు సంక్షేమ సంఘం విజ్ఞప్తి

విశాలాంధ్ర-చిత్తూరు: జిల్లాలో మామిడికి మద్దతు ధర అందే విధంగా అధికారులు చొరవ తీసుకోవాలని రైతు సంక్షేమ సంఘం జిల్లా కన్వీనర్ జనార్ధన్ జిల్లా కలెక్టర్ కు విజ్ఞప్తి చేశారు. మామిడికి అందకపోతే రైతులు రోడ్డెక్కే పరిస్థితిలో ఉన్నాయని పేర్కొన్నారు. ప్రభుత్వ నిర్ణయం పకడ్బందీ అమలుకోసం, రైతులకు తోడ్పాటు కల్పించేందుకు పలు విభాగాల సమన్వయంతో 14 పేజీలు ఉత్తర్వులు పంపడం అభినందనీయం.ఇది ఎంతో ఉపశమనంగా ఉంటుందని పేర్కొన్నారు. అయితే నేటికీ ఫ్యాక్టరీ యజమానులు కొందరు, మండీలు సైతం ఏకపక్షంగా, లెక్కలేనితనంగా ప్రవర్తిస్తున్న తీరు గర్హనీయంగా ఉందని, ప్రభుత్వ నిర్ణయాన్ని పెడచెవిని పెట్టడం, మరి కొందరు ప్రభుత్వ ఉత్తర్వులకు వక్ర భాష్యాలు చెబుతున్న ఫ్యాక్టరీ యజమానులపై కఠిన చర్యలు తీసుకోవాలని ఆయన విజ్ఞప్తి చేశారు.

'గంగమ్మ జాతరలో ఎమ్మెల్యే మురళీమోహన్

విశాలాంధ్ర-గంగాధర నెల్లూరు: గంగాధర నియోజవర్గం, పెనుమూరు మండలం, జెట్టిగుండ్లపల్లి గ్రామంలో గంగమ్మ జాతర కన్నుల పండుగగా జరిగింది. ఈ కార్యక్రమానికి "పూతలపట్టు శాసనసభ్యులు డాక్టర్ కలికిరి మురళీమోహన్ గారు" ముఖ్య అతిధిగా హాజరయ్యారు. స్థానిక నాయకులు ఎమ్మెల్యేను ఘనంగా సత్కరించి స్వాగతం పలికారు. అనంతరం గంగమ్మ అమ్మవారిని దర్శించి ఆశీస్సులు అందుకున్నారు. అనంతరం ఆలయ అర్చకులు వేద ఆశీర్వాదం అందజేసి అమ్మవారి తీర్థ ప్రసాదాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి వెంకటేష్ చౌదరి, ఐరాల మండలం టిడిపి అధ్యక్షులు గంగారపు హరిబాబు చౌదరి, కాణిపాకం మాజీ ఆలయ ఛైర్మన్ మణినాయుడు తదితరులు పాల్గొన్నారు.

చంద్రగిరి నియోజకవర్గ అభివృద్దే లక్ష్యం: పులివర్తి నాని

విశాలాంధ్ర - పాకాల : చంద్రగిరి నియోజకవర్గం యొక్క అభివృద్ధి తన ప్రధాన లక్ష్యమని చంద్రగిరి శాసనసభ్యులు పులివర్తి నాని పేర్కొన్నారు. పాకాల మండలంలో 2.22 కోటి రూపాయల వ్యయంతో నూతనంగాఏర్పాటు చేసిన సిమెంట్ రోడ్లను పులివర్తి నాని బుధవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లా డుతూ కుల,మత ,రాజకీయాలకు అతీతంగా నియోజకవర్గాన్ని అభివృద్ధి చేస్తానని తెలియజేశారు. రమణయ్య గారి పల్లెలో 1.62 కోట్లు, మొగరాల గ్రామంలో 1.20 కోట్లు , దామలచెరువు గ్రామ పంచాయతీ ఊటు వంకలో 40 లక్షల రూపాయల వ్యయంతో ఏర్పా టు చేసిన సిమెంట్ రోడ్లను స్థానిక నాయకులతో కలిసి ప్రారంభిం చారు. ప్రభుత్వం అధికారం చేపట్టిన ఈ ఏడాది కాలంలోనే మండల వ్యాప్తంగా త్రాగునీరు, రోడ్ల సమస్య పరిష్కా రానికి అధిక ప్రాధాన్యత ఇచ్చినట్లు గుర్తు చేశారు.ఎన్నికల సంద ర్భంగా మండలంలో పర్యటించినప్పుడు ప్రజలు తన దృష్టికి తీసుకుని వచ్చిన సమస్యలన్నింటిని ఈ ఐదేళ్ల లోపు పరిష్కరించడానికి శక్తి వంచన లేకుండా కృషి చేస్తానని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో అధిక సంఖ్యలో టిడిపి, జనసేన నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

అంతర్ రాష్ట్ర దోపిడి దొంగ అరెస్టు

విశాలాంధ్ర-తిరుపతి: ఈనెల మూడవతేదీ తెల్లవారు జమున 3 గంటల సమయంలో తిరుపతి రేణిగుంట రోడ్డు లో ఉన్న భార్గవి ఆటో మారుతి సుజుకి షోరూమ్ కొందరు గుర్తు తెలియని దొంగలు షోరూమ్ వెనుక నుండి ప్రవేశించి షో రూమ్ లో ఉన్న ఆఫీసు లో ఉన్న ఆఫీసు మేనేజర్ యొక్క నోరు, చేతులు, కాళ్ళు, కట్టి వేసి అతని వద్ద ఉన్న సెల్ ఫోన్ లాక్కొని, అలాగే కాష్ కౌంటర్ లో ఉన్న కాష్ లాకర్ ను తీసుకుని వెళ్ళి అందులోని 5 లక్షల రూపాయల నగదు దొంగిలించుకుని వెళ్ళినారు. అందుపై షోరూమ్ మేనేజర్ యొక్క పిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు. జనవరి నుండి కార్ షోరూమ్ లలో వరుసగా జరుగుతున్న నేరాల ను ఛేదించాలని జిల్లా ఎస్పీ హర్ష వర్ధన్ రాజు ఆదేశాల మేరకు, తిరుపతి సిసిఎస్ అడిషనల్ ఎస్పీ నాగభూషణరావు పర్యవేక్షణలో, తిరుపతి సిసిఎస్ డిఎస్పి శ్యామ్ సుందరం ఇన్స్పెక్టర్లు: న్న పెద్దయ్య, యన్. శివ కుమార్ రెడ్డి, జి.ప్రకాష్ కుమార్, మరియు . ప్రదీప్ కుమార్ రెడ్డి, సిసిఎస్ సిబ్బంది బృందాలుగా ఏర్పడి, అనుమానితుల గురించి విచారించి, వారి కదలికల పైన నిఘా పెట్టి,బుధవారం తిరుచానూరు బై పాస్ రోడ్డు, ఉప్పరపల్లి క్రాస్, వద్ద ముద్దాయిని అరెస్టు చేసి, అతని నుండి మొత్తం 01,48,500/- రూపాయల నగదు మరియు ఒక లాప్టాప్ బ్యాగు ను స్వాధినం చేసుకున్నారు. ఆంధ్రప్రదేశ్, కర్ణాటక, కేరళ, కర్ణాటక, తమిళనాడు రాష్ట్రములలో కార్ షోరూమ్ లు, షాపింగ్ మాల్ లు వద్ద రాక్కీ నిర్వహించి అనుకూలముగా ఉన్న వాటిని ఎంచుకున్న షోరూమ్ లలో అర్ధ రాత్రి సమయాలలో నేరములు చేస్తారు, కొన్ని సమాయములలో వారికి డబ్బులు అవసరము అయినపుడు అర్ధరాత్రి సమయాలలో ప్రయాణములు చేయు వారి పై కూడా దాడులు చేసి వారి వద్ద ఉన్న విలువైన వాటిని దోచుకుని వెళతారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పి గారు మీడియా తో మాట్లాడుతూ... ఇదిలా ఉంటే బయట నుంచి తిరుపతి కి వచ్చి కూలీలుగా ఉన్న వారిపై నిఘా ఉంచాము. కూలీలు వివరాలు సేకరించడం తోపాటు వారి ఫ్రింగర్ ప్రింట్స్ కూడా తీసుకుంటున్నాము.జిల్లాలో వ్యాప్తంగా రోజుకు 50 మంది కొత్తవారు ఫింగర్ ప్రింట్లు సేకరిస్తున్నాము.ఇప్పటి వరకు సుమారు 1500 మంది కొత్తవారివి ఫింగర్ ప్రింట్లు సేకరించడం జరుగినది. ఈ ఫింగర్ ప్రింట్ చేయడం వలన చాలామంది పట్టుకోవడం జరిగింది. అంతేకాకుండా నేరల నిరోదిన మరియుజరిగినటువంటి నేరలను కనిపెట్టడం జరుగుతోంది.విష్ణు నివాసం, శ్రీనివాసం లో ఇప్పటి వరకు 20 మంది సెల్ ఫోన్ దొంగలను పట్టుకోవడం జరిగింది. 20 సెల్ ఫోన్స్ కూడా రికవరీ చేసి ఫిర్యాదు దారులకు అప్పగించడం జరిగింది.విష్ణు నివాసం, శ్రీనివాసం లలో ఉంటున్న భక్తులు కూడా అప్రమత్తంగా ఉండాల్సిన అవసరం ఎంతైన ఉందని. అంతే కాకుండా అధునాతన మాట్రిక్ థర్మల్ 4 కెమెరా లు వల్లన కొంతవరకు దొంగతనాలు, బహిరంగ ప్రదేశాలలో మద్యం సేవించడం చాలా వరకు తగ్గాయి.నిరంతరం ప్రతి రోజు వివిధ ప్రదేశాలలో డ్రోన్ కెమెరా తో విధులు నిర్వర్తిస్తున్నాము.జిల్లా వ్యాప్తంగా ఇప్పటి వరకు 13187 సిసికెమెరాలను అమర్చడం జరిగింది. సాంకేతిక కారణాలు వల్లన 73 కెమెరాలు పని చేయడం లేదు..13,114 సిసి కెమెరాలు పని చేస్తున్నాయి. ఇంకా కొన్ని ప్రదేశకీలకమైన ప్రదేశాలలో సిసి కెమెరాలు అమర్చేందుకు ప్రణాళికలు సిద్ధం చేస్తున్నాము. ఈ కేసు లో ప్రతిభ కనపరిచిన సిబ్బంది:- ఈ కేసులో ప్రతిభ కనబరిచిన తిరుపతి సిసిఎస్ ఇన్స్పెక్టర్ లు వి. చిన్న పెద్దయ్య, యన్.శివ కుమార్ రెడ్డి, జి.ప్రకాష్ కుమార్, సబ్ ఇన్స్పెక్టర్ ప్రదీప్ కుమార్ రెడ్డి క్రైమ్ పార్టీ సిబ్బంది , మురళి, హెడ్ కానిస్టేబుల్లు అయిన రవి ప్రకాష్, మునిరాజులు, కానిస్టేబుల్ అయిన నాగరాజు, మోహన్, మరియు చంద్రగిరి పోలీస్ వారు ముని రత్నం, పురందర, అలాగే సైబర్ ల్యాబ్ సిబ్బంది రాజశేఖర్ లను తిరుపతి జిల్లా ఎస్పి గారు అభినందించి వారికి నగదు రివార్డ్ లు ఇవ్వడము జరిగింది అని మరియు ప్రస్తుతము మిగిలిన దొంగల పరారీ లో ఉండగా వారిని పట్టుకోవాడనికి సిబ్బందిని నియమించ డమైనది అని తెలియచేసినరు. కిల్లోడ్ గ్యాంగ్ ను డిటెక్ట్ చేయడం జరిగింది. ఈ కేసులో నలుగురు ముద్దాయిలు ఉన్నారు.

ఇండియన్ బ్యాంకులో పొదుపు సంఘాలు ఖాతాలు ఓపెన్ చేసుకోండి

విశాలాంధ్ర బైరెడ్డిపల్లి బైరెడ్డిపల్లి మండల కేంద్రంలోని ఇండియన్ బ్యాంక్ నందు పొదుపు సంఘం సభ్యులు ఖాతాలు ఓపెన్ చేసుకోవాలని మేనేజర్ ప్రిన్స్ కుమార్ తెలియజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తమది ప్రభుత్వ బ్యాంకు అని తమ బ్యాంకులో బంగారు నగల పైన లోన్లు,క్రాప్ లోన్లు,ఫిక్స్ డిపాజిట్లు వంటి ఎన్నో సదుపాయాలు ఉన్నాయని లాకర్ సదుపాయాలు కూడా ఉన్నాయని, దీన్ని ప్రజలందరూ గుర్తించి సద్వినియోగం చేసుకోవాలని తెలియజేశారు. క్రాప్ లోన్లు కావలసిన వాళ్లు పాసుపుస్తకం టైటిల్ ఐడి ఉంటే చాలని తక్కువ వడ్డీతో లోన్లు ఇస్తున్నామని తెలియజేశారు. బంగారంపై తక్కువ వడ్డీతో లోన్లు తీసుకోవచ్చు అన్నారు. ఫిక్స్ డిపాజిట్లు చేసినట్లయితే ఎక్కువ వడ్డీని పొందవచ్చునని, సీనియర్ సిటిజన్స్ కైతే 7.30% వరకు వడ్డీ వస్తుందని ఈ సందర్భంగా ఆయన తెలియజేశారు. ఖాతాదారులు అందర్నీ సమన్వయపరిచి తమకు ఉన్నటువంటి పథకాల గురించి వివరించనున్నట్లు ఆయన ఈ సందర్భంగా తెలియజేశారు.

ఆలరించిన అర్జునుని తపస్సు

విశాలాంధ్ర కార్వేటినగరం: మండల పరిధిలోని కొల్లాగుంట గ్రామంలో వెలసి ఉన్న శ్రీద్రౌపదీ సమేత ధర్మరాజులస్వామి వారి వార్షిక బ్రహ్మోత్సవంలో భాగంగా బుధవారం అర్జునుని తపస్సు భక్తులను ఎంతగానో అలరించింది. ఈ సందర్భంగా అమ్మవారిని ప్రత్యేకంగా అలంకరించి పూజాకార్యక్రమం నిర్వహించారు. 11 గంటల నుంచి అర్జున వేషధారుడు మెట్టు మెట్టుకు పద్యాలు పాడుతూ తనతో తీసుకెళ్ళిన నిమ్మకాయలు, వీభూతి, పుష్పాలను భక్తులపైకి విసురుతూ తపస్సుమాను అదిరోహించారు, మహిళా భక్తులు తడిబట్టలతో తపస్సుమాను చుట్టూ అధిక సంఖ్యలో వరపడ్డారు. నిమ్మకాయలు వీభూతి కోసం యువత భక్తులు ఎగబడ్డారు, శివ పార్వతులను నంది వాహనంపై ప్రతిష్టించి గ్రామ వీదుల్లో ఊరేగించారు. రాత్రి శ్రీపాండురంగ కళానాట్యమండి వారు ఉత్తరగోహణ నాటకాన్ని భక్తులకు కనులకు కట్టినట్లు ప్రదర్శించారు.

సహాయ సంచాలకులుగా వేలాయుధం బాధ్యతలు

విశాలాంధ్ర - తిరుపతి : తిరుపతి సహాయ సంచాలకులుగా ,వేలాయుధం ఈరోజు పదవి బాధ్యతలు స్వీకరించారు. బుధవారం తిరుపతిలోని స్థానిక కలెక్టరేట్లో ఉన్న 4 అంతస్తుల ఉన్న సమాచార పౌర సంబంధాల కార్యాలయంలో సహాయ సంచాలకులుగా ఈరోజు శ్.వేలాయుధం పదవి బాధ్యతలు స్వీకరించారు. గతంలో తిరుపతి, రాజంపేట, అనంతపురం ప్రాంతాలలో సమాచార పౌర సంబంధాల కార్యాలయాలలో డివిజనల్ పిఆర్ఓగా విధులు నిర్వహించారు. అనంతరం అనంతపురం, సమాచార పౌర సంబంధాల కార్యాలయంలో పదవులు నిర్వహించారు. శ్రీ సత్యసాయి జిల్లాలో పదవులు నిర్వహిస్తూ,ఇటీవల ప్రభుత్వ బదలి ఉత్తర్వులు మేరకుసమాచార పౌర సంబంధాల శాఖ డైరెక్టర్ హిమంస్ శుక్ల ఉత్తర్వులు మేరకు ఈరోజు, తిరుపతి, సహాయ సంచాలకులుగా శ్ వేలాయుధం పదవి బాధ్యతలు చేపట్టారు.

ఎర్రచందనం స్మగ్లర్లపై పీడీ యాక్ట్

విశాలాంధ్ర-తిరుపతి: ఎర్రచందనం అక్రమ రవాణాకు చెందిన పలు కేసుల్లో ముద్దాయిగా ఉన్న తమిళనాడుకు చెందిన అజిత్ బాబు ఎలియాస్ అజిత్ పై టాస్క్ ఫోర్స్ అధికారులు పీడీ యాక్ట్ అమలు చేశారు. టాస్క్ ఫోర్స్ హెడ్ శ్రీ ఎల్. సుబ్బారాయుడు ప్రత్యేక కార్యాచరణ అములులో భాగంగా టాస్క్ ఫోర్స్ ఎస్పీ పీ శ్రీనివాస్ గారి అధ్వర్యంలో ఎర్రచందనం అక్రమ రవాణా నిరోధించడమే కాకుండా, నమోదైన కేసులను నిరూపించే విధంగా దర్యాప్తు చేపడుతున్నారు. ఇందులొ భాగంగా గత ఐదేళ్లుగా 10కంటే ఎక్కువ కేసుల్లో ఎర్రచందనం అక్రమ రవాణా వృత్తిగా చేసుకుని, ముఠాగా ఏర్పడి స్మగ్లింగ్ కు పాల్పడుతున్న అజిత్ బాబు ఎలియాస్ అజిత్ (22)పై పీడీ యాక్ట్ అమలుకు టాస్క్ ఫోర్స్ హెడ్ ఎల్. సుబ్బారాయుడు సిఫారసు చేశారు. ఈ మేరకు తిరుపతి జిల్లా కలెక్టరు, జిల్లా మెజిస్ట్రేట్ డాక్టర్ ఎస్. వెంకటేశ్వర్ గారు, అతనిపై పీడీ యాక్ట్ అమలుకు ఉత్తర్వులు జారీ చేశారు. ఈ వ్యక్తి ఎర్రచందనం కొల్లగొట్టడుతూ, వన్య మృగాల చట్టాలను ఉల్లంఘించి నేరాలు చేస్తూ ప్రజాజీవనానికి అటంకం కలిగిస్తున్నట్లు గుర్తించారు. పీడీ యాక్ట్ అమలులో భాగంగా నిందితుడిని కడప సెంట్రల్ జైలుకు తరలించారు. ఎర్రచందనం అక్రమ రవాణా నిరోధకంలో భాగంగా పీడీ యాక్ట్ అమలు చేయడానికి వెనుకాడబోమని టాస్క్ ఫోర్సు ఎస్పీ పీ.శ్రీనివాస్ హెచ్చరించారు. ఎర్రచందనం కేసుల్లో ఇప్పటికే అనేక మందికి శిక్షలు పడ్డాయని గుర్తు చేశారు. యువత ఎర్రచందనం అక్రమ రవాణాకు ప్రయత్నించి వారి భవిష్యత్తును పాడు చేసుకోవద్దని చెప్పారు. స్మగ్లర్లకు శిక్ష పడటంతో పాటు వారి ఆస్తులు కూడా జప్తు చేసుకో పడతాయని తెలియజేసారు.

ప్రధాన మంత్రి సురక్షిత మాతృత్వ అభయాన్ కార్యక్రమం

విశాలాంధ్ర- చౌడేపల్లి : ప్రధాన మంత్రి సురక్షిత మాతృత్వ అభయాన్ లో భాగంగా చౌడేపల్లి పరధిలో ఉన్న 8 సచివాలయాల్లో గల 30 మంది గర్భిణీ స్త్రీలను పరీక్షించి, హై రిస్క్ కేసులను గుర్తించి తగు సూచనలను మందులు ఇవ్వడం జరిగింది.హై రిస్క్ కేసులు అనగా ముందు సిజేరియన్ అయిన వాళ్ళు, ప్రస్తుత గర్భంలో మధుమేహం, బి పి, థైరాయిడ్, తీవ్ర రక్త హీనత, ముందు అబొర్షన్ అయిన వాళ్ళు మొదలగు కేసులు. ముందుగా వీటిని గుర్తుంచి మాత శిశు మరణాలు, అనారోగ్యాలు తగ్గించుట కార్యక్రమం యొక్క ముఖ్య ఉద్దేశం. పౌష్టికాహారంతో రక్తహీనత దూరం. హై రిస్క్ కేసులు 20 శాతం వరకు ఉంటాయాని తెలిపారు. డాక్టర్ పావ్ కుమార్ తెలిపారు. సూపర్ వైజర్ రెడ్డెమ్మ, జమున, యం.యల్.హెచ్.పిలు, ఆశ కార్యకర్తలు తదితరులు కార్యక్రమంలో పాల్గొన్నారు.

ఘనంగా గువ్వల రమేష్ రెడ్డి జన్మదిన వేడుకలు

విశాలాంధ్ర-చౌడేపల్లి : పట్టణం లోని బస్టాండ్ కూడలిలో తెలుగుదేశం పార్టీ మండల అధ్యక్షులు గువ్వల రమేష్ రెడ్డి (చిట్టి) జన్మదిన వేడుకలను ఆయన అభిమానులు ఘనంగా నిర్వహించారు. స్థానిక బస్టాండ్ నందు భారీ కేక్ కట్ చేసి అన్నదాన కార్యక్రమం నిర్వహించి అందరికి పంచి పెట్టారు.అనంతరం పలు సేవ కార్యక్రమాలను నిర్వహించారు. రమేష్ రెడ్డి జన్మదినం సందర్భంగా రక్తదాన శిబిరాన్ని ఏర్పాటు చేసి అభిమానులు రక్తదానం చేసారు. అదేవిదంగా మండల ఆరోగ్య కేంద్రం నందు రోగులకు,గర్భిణీ స్త్రీలకు పాలు, పండ్లు పంపిణి చేసారు.పలువురు మాట్లాడుతు స్వర్గీయ గువ్వల రామకృష్ణ రెడ్డి సేవలు మరువలేమని అదే బాటలో రమేష్ రెడ్డి ప్రజల సేవలో ముందుకు వెళ్తున్నారని అలాంటి నాయకులు నిండు నూరేళ్లు ఆ భగవంతుని ఆశీస్సులతో చల్లగా వుండాలని కొనియాడారు. కార్యక్రమములో మండల నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

రాష్ట్ర అభివృద్ధి చంద్రబాబుతోనే సాధ్యం,: ఎమ్మెల్యే విజయ్ శ్రీ

విశాలాంధ్ర -ఓజిలి: రాష్ట్ర అభివృద్ధి నారా చంద్రబాబు నాయుడు తోనే సాధ్యమని సూళ్లూరుపేట ఎమ్మెల్యే నెలవల విజయ్ శ్రీ తెలియజేశారు. ఈ సందర్భంగా ఆమె బుధవారం నాడు బట్ల కనుపూరు పంచాయతీ పరిధిలో 8 కోట్ల 38 లక్షల రూపాయల పీఎం జి ఎస్ వై నిధులతో నిర్మించిన తారు రోడ్డును ప్రారంభోత్సవం చేశారు. సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఈ రోడ్డు కక్ర బల్లవోలు ఆర్ అండ్ బి రోడ్డు నుండి బట్ల కనుపూరు పంచాయతీ మీదగా అయ్యవారిపాలెం రోడ్డు వరకు తారు రోడ్డు నిర్మాణం చేయడం ప్రజలకు ఎంతో ఉపయోగపడుతుందని ఆమె తెలియజేశారు రాష్ట్రం విడిపోయి రాజధాని కూడా లేని మన రాష్ట్రానికి చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రి కావడం మన అందరి అదృష్టమని ఆమె పేర్కొన్నారు. దేవతల రాజధాని అయిన అమరావతి పనులు కూటమి ప్రభుత్వం ద్వారా శరవేగంగా జరుగుతున్నాయని ఎమ్మెల్యే విజయ్ శ్రీ తెలియజేశారు. గత వైసిపి ప్రభుత్వం మూడు రాజధానుల పేరుతో అమరావతి అభివృద్ధి కాకుండా జగన్ మోహన్ రెడ్డి అడ్డుకున్నారని ఆమె ఆరోపించారు. అదేవిధంగా సూళ్లూరుపేట నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ ఇంచార్జి నెలవల సుబ్రహ్మణ్యం మాట్లాడుతూ రాష్ట్రం విడిపోయి అప్పుల తో ఉన్న ఆంధ్ర రాష్ట్రాన్ని వైసీపీ ప్రభుత్వంలో మరింత అప్పుల పాలు చేసిందని అందువల్ల అభివృద్ధిలో వెనకబడిపోయిందని తెలియజేశారు ఇప్పుడు కూటమి ప్రభుత్వం చంద్రబాబు నాయుడు నాయకత్వంలో ఎన్నికలకు ముందు ప్రజలకు ఇచ్చిన సూపర్ సిక్స్ హామీలను నెరవేర్చుకుంటూ రాష్ట్రాన్ని అభివృద్ధిలో నడిపిస్తున్నారని ఆయన తెలియజేశారు. కార్యక్రమంలో మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు విజయ్ కుమార్ నాయుడు, తెలుగుదేశం పార్టీ నాయకులు గున్నం రెడ్డి మధుసూదన్ రెడ్డి, రవీందర్ రెడ్డి ,డాక్టర్ అంకయ్య, ఎద్దుల ధనంజయ రెడ్డి , మన్మధరావు తదితరులు పాల్గొన్నారు.

గుజిరి వ్యాపారస్తులకు రక్షణ ఏఐటీయుసి ఎర్రజెండా

పోలీసుల వేధింపులు ఆపాలి ప్రభుత్వ రక్షణ కావాలి- మహాసభ తీర్మానం

తిరుపతి నగర నూతన కార్యవర్గం ఎన్నికు అధ్యక్ష కార్యదర్శులుగా బాలన్ , అజీమ్, గౌరవ అధ్యక్షులుగా ఎన్ డి రవి

విశాలాంధ్ర -తిరుపతి: నగర గుజిరి వ్యాపారుల సంఘం నగర మహాసభ తిరుపతి బైరాగి పట్టెడలు గల గంధమనేని శివయ్య భవన్ లో జరిగినది- ఈ సమావేశానికి ఏఐటియుసి నగర అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు కే వై రాజా ఎన్ డి రవి లు మరియు గుజిరి వ్యాపారుల సంఘం జిల్లా నాయకులు - అల్లా బకస్ లు పరిశీలకులుగా హాజరయ్యారుగత రెండు సంవత్సరాల కాలంగా తిరుపతి నగరంలో గుజిరి వ్యాపారులకు అండగా ఏఐటియుసి ఎర్రజెండా నిలిచిందని వారికి ఏ సమస్య వచ్చినా పోలీసుల వేధింపుల నుండి మునిసిపల్ అధికారుల దౌర్జన్యాల నుండి కాపాడటంలో ఏఐటియుసి ఎర్రజెండా ప్రముఖ పాత్ర పోషించిందని విడివిడిగా ఒంటరిగా ఉన్న గుజిరి వ్యాపారస్తులందరని ఒకటి చేయడంలో ఐక్య పరచడంలో సమస్యలను పరిష్కరించడంలో ఏఐటీయూసీ నాయకత్వం సంపూర్ణ సహకారాన్ని మన సంఘానికి అందించిందని అందువల్లే మనం రాష్ట్రంలోనే మొట్టమొదటిసారి గుజిరి వ్యాపార సంఘాన్ని ఏర్పాటు చేయడం అభివృద్ధి పరచడం విస్తరించడం ప్రధాన పనిగా మనం పని చేశామని వారు తెలియజేశారు ఈ సందర్భంగా నూతన కమిటీని ఏర్పాటు చేయడం జరిగింది.గుజిరి వ్యాపారుల సంఘం ఏఐటియుసి అనుబంధయ- తిరుపతి నగర సమితి-17 మందితో ఏర్పాటు ఆఫీస్ బేరర్స్ గా ఏడు మంది సమితి సభ్యులుగా తొమ్మిది మంది మొత్తం 17 మందితో సమితి ఏర్పాటు గౌరవ అధ్యక్షులుగా ఎన్ డి రవి అధ్యక్షులుగా ఎఆర్ భాలన్ కార్యదర్శిగా ఎమ్ అజీమ్ కోశాధికారిగా ఎస్ సుభాన్ - ఉపాధ్యక్షులుగా ఎశ్రీ రాములు- సహాయ కార్యదర్శిలుగా ఎషుక్కూర్- మహబూబ్ బాషా సమితి సభ్యులుగా 9 మరో తొమ్మిది మంది ఎన్నికనూతన సమితి ఏర్పాటు తర్వాత రానున్న రెండు సంవత్సరాల కాలంలో చేపట్టవలసిన కర్తవ్యాలను మహాసభ చర్చించి నిర్ణయించడం జరిగింది అందులో భాగంగా ఈనెల 20 వ తేదీన గుజిరి వ్యాపారుల సంఘం జిల్లా మహాసభలు తిరుపతిలో జరగనున్నాయి జిల్లాల్లో నుండి అన్ని ప్రాంతాల నుండి గుజిరి వ్యాపారస్తులు కదలి రావాలి అని మహాసభ తీర్మానించింది

ఘనంగా బాలక్రిష్ణ జన్మదిన వేడుకలు

విశాలాంధ్ర -నాయుడుపేట: సూళ్లూరుపేట నియోజకవర్గం నాయుడుపేటలో తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో సూళ్లూరుపేట నియోజకవర్గం శాసనసభ్యులు డాక్టర్ నెలవల విజయశ్రీ సూళ్లూరుపేట నియోజకవర్గ ఇన్చార్జి మాజీ ఎంపీ మాజీ శాసనసభ్యులు నెలవల సుబ్రహ్మణ్యం ఆధ్వర్యంలో హిందూపురం ఎమ్మెల్యే నందమూరి బాలకృష్ణకి జన్మదిన శుభాకాంక్షలు చెబుతూ బందిల లక్ష్మీ భారీ కేక్ కట్ చేశారు ఆమె వెంట హైమావతి, సునీతమ్మ, భవాని, అడ్వకేట్ మరియు ఎస్సీ సెల్ అధ్యక్షులు పసల గంగా ప్రసాద్, పలుకూరు ముత్యాలయ్య, బల్లి ముత్యాలయ్య, మోహన్ తిరుపతి జిల్లా ఆర్గనైజర్ సెక్రెటరి ముండెంబాబు తెలుగుదేశం కార్యకర్తలు, నాయకులు అందరూ పాల్గొన్నారు.

గరుడవాహనంపై శ్రీ ప్రసన్న వేంకటేశ్వరుడు

విశాలాంధ్ర-తిరుపతి: అప్పలాయగుంట శ్రీ ప్రసన్న వేంకటేశ్వర స్వామివారి బ్రహ్మోత్సవాల్లో భాగంగా బుధవారం రాత్రి 7.30గం.లకు శ్రీ ప్రసన్న వేంకటేశ్వం స్వామి వారు గరుడ వాహనంపై శ్రీ ప్రసన్న వేంకటేశ్వరస్వామి భక్తులను అనుగ్రహించారు.రాత్రి 7.30 గంటలకు గరుడ వాహనసేవ ప్రారంభమైంది. భక్తులు అడుగడుగునా కర్పూరహారతులు సమర్పించి స్వామివారిని దర్శించుకున్నారు. ఉదయం 9.30 - 11 గం.ల మధ్య స్నపన తిరుమంజనం నిర్వహించారు. సాయంత్రం 5 గం. నుండి 5.30 గం.ల వరకు శ్రీవారిని ఊంజల్ మండపమునకు వేంచేపు చేశారు. సా. 5.30 - 6.30 గం.ల మధ్య ఊంజల్ సేవ నిర్వహించారు.అనంతరం రాత్రి 7.30 గం.లకు గరుడ వాహనంపై శ్రీ ప్రసన్న వేంకటేశ్వరస్వామి భక్తులను అనుగ్రహించారు. గరుడ సేవను తిలకించేందుకు విశేష సంఖ్యలో భక్తులు తరలి వచ్చారు. జూన్ 12న గురువారం ఉదయం 8.00 గం.లకు హనుమంత వాహనంపై స్వామి వారు వివరించనున్నారు వాహన సేవలో టిటిడి జేఈవో శ్రీ వి వీరబ్రహ్మం, డిఎల్వో వరప్రసాద్ రావు, డిప్యూటీ ఈవో హరీంద్రనాథ్, వీజీవో సురేంద్ర, హెల్త్ ఆఫీసర్, డా. సునీల్ కుమార్, ఏఈవో దేవరాజులు, సూపరింటెండెంట్ శ్రీవాణి, టెంపుల్ ఇన్స్పెక్టర్ శివకుమార్, అర్చకులు, శ్రీవారి సేవకులు,భక్తులు పాల్గొన్నారు.

కేంద్ర హోం సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్‌కి ఘన స్వాగతం

విశాలాంధ్ర-తిరుపతి: కేంద్ర హోం సహాయ మంత్రి బి.సంజయ్ కుమార్ కి స్థానిక పోలీస్ పేరేడ్ గ్రౌండ్‌లో జిల్లా ఎస్పీ వి.హర్షవర్ధన్ రాజు పుష్పగుచ్ఛం ఇచ్చి ఘన స్వాగతం పలికారు. అనంతరం పోలీస్ పేరేడ్ గ్రౌండ్ నందు కేంద్ర హోం సహాయ మంత్రి బి.సంజయ్ కుమార్ మొక్కలు నాటారు. ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పీలు కె.రావి మనోహరచారి, శాంతి భద్రతలు, నాగభూషణం రావు క్రైమ్స్, శ్రీనివాసరావు ఆర్మడ్ రిజర్వుడ్, డీఎస్పీలు భక్తవతలం, శ్యామ్ సుందర్, రామకృష్ణా చారి, చిరంజీవి ఆర్మడ్ రిజర్వుడ్, సి.ఐ. లు. వినోద్ కుమార్, సైబర్ క్రైమ్స్ ఈశ్వర్ కమండ్ కంట్రోల్, ఆర్.ఐ.లు రాజశేఖర్ రెడ్డి, రమణారెడ్డి, పోతారాజు, హరికృష్ణ, ఎస్టీ ఎఫ్, సిబ్బంది మరియు పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

ముక్కంటి సేవలో ఎమ్మెల్సీ కావలి గ్రీష్మ

విశాలాంధ్ర-శ్రీకాళహస్తి: జ్ఞానప్రసూనాంబ సమేత శ్రీకాళహస్తీశ్వరస్వామిని బుధవారం విజయనగరానికి చెందిన శాసన మండలి సభ్యురాలు కావలి గ్రీష్మ కుటుంబ సభ్యులతో కలిసి దర్శించుకున్నారు. ఆలయ అధికారులు ఈమెకు దక్షిణ గోపురం వద్ద సంప్రదాయబద్ధంగా స్వాగతం పలికి ప్రత్యేక దర్శన ఏర్పాట్లు చేశారు. దర్శనానంతరం మృత్యుంజయస్వామి సన్నిధిలో ఆలయ పండితులు ఆశీర్వచనం ఇచ్చారు. అదేవిధంగా స్వామి అమ్మవార్ల జ్ఞాపిక, తీర్థ ప్రసాదాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ అధికారులు పాల్గొన్నారు.

జిల్లాలో రెవెన్యూ శాఖలో బదిలీలు

విశాలాంధ్ర-చిత్తూరు: ఉమ్మడి చిత్తూరు జిల్లాలో రెవెన్యూ శాఖలో భారీగా బదిలీలు జరిగాయి. చిత్తూరు జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్ ఆధ్వర్యంలో ఈ బదిలీల ప్రక్రియ కొనసాగింది. చిత్తూరు అర్బన్ తాసిల్దార్ చంద్రశేఖర్ రెడ్డిని తిరుపతి జిల్లాకు, తిరుపతి డిఎస్ ఆఫీసులో పనిచేస్తున్న రేఖను చిత్తూరు జిల్లాకు బదిలీ చేశారు. ఉమ్మడి జిల్లాలో 24 మంది డిప్యూటీ తాసిల్దార్లకు పదోన్నతి కల్పిస్తూ వివిధ జిల్లాలను కేటాయిస్తూ చిత్తూరు జిల్లా కలెక్టర్ ఉత్తర్వులు జారీ చేశారు. అన్నమయ్య జిల్లా కేటాయించిన డీటీలు భావజాన్ ను సంబేపల్లికి, హరికుమార్ తంబళ్లపల్లి, రామాంజనేయులును రామపురానికి, ప్రదీప్ ను ములకలచెరువుకు, క్రాంతి కుమార్ కె.వి పల్లికి, తపస్విని కురబలకోట, అజారుద్దీన్ డీఎస్ఓ కార్యాలయం, పవులేటి వాల్మీకి పురానికి, బదిలీ అయ్యారు. తిరుపతి జిల్లా కు శాంతి ఆర్డీవో కార్యాలయం శ్రీకాళహస్తి, తనుజ డిఎస్ఓ కార్యాలయం తిరుపతి లకు కేటాయించారు. చిత్తూరు జిల్లాకు కేటాయించిన డీటీల వివరాలు ఇలా ఉన్నాయి. రాఘవేంద్ర తిరుపతి, పార్థసారథి యాద మరి, రమేష్ బాబు పూతలపట్టు, కిరణ్ విజయపురం, జయసింహ పులిచర్ల, శ్రీనివాసులు తిరుపతి, శ్రావణ్ కుమార్ పెనుమూరు, రాధిక తిరుపతి, నాగరాజు కార్వేటినగరం, కౌలేష్ విజయపురం, మాధవి చౌడేపల్లి ,కళ్యాణి బంగారుపాలెంకు కేటాయించారు. వీరికి ఆయా జిల్లాల కలెక్టర్లు తదుపరి పోస్టింగ్ లు ఇవ్వనున్నారు.

పేద ప్రజల అభ్యున్నతే ప్రభుత్వ ధ్యేయం

- పూతల పట్టు శాసనసభ్యులు డాక్టర్ కె.మురళి మోహన్
- ఏ.గొల్లపల్లిలో 47 మందికి ఇంటి పట్టాలు పంపిణీ చేసిన జిల్లా కలెక్టర్, ఎమ్మెల్యే

విశాలాంధ్ర-పూతలపట్టు: పూతలపట్టు నియోజకవర్గం తవణంపల్లి మండలం ఏ గొల్లపల్లి గ్రామంలోని దళితవాడలో దాదాపు 25 సంవత్సరాలుగా నివాసం ఉంటున్న పేద కుటుంబాలకు ఇండ్ల స్థలాలు పట్టాలభృత కల్పించేందుకు చేపట్టిన చర్యలు ఫలవంతం అయ్యారు. బుధవారం జరిగిన ఇంటి పట్టాల పంపిణీ కార్యక్రమంలో చిత్తూరు జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్, పూతలపట్టు శాసనసభ్యులు డాక్టర్ కలికిరి మురళీమోహన్, ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా 47 మంది లబ్ధిదారులకు ఇంటి పట్టాలు పంపిణీ చేశారు. దళితవాడలో నివాసము ఉన్నప్పటికీ పట్టాలు లబ్దిత లేక ఇబ్బందులు పడుతున్న విషయం స్థానిక శాసనసభ్యులు డాక్టర్ మురళి మోహన్ గుర్తించి జిల్లా కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లారు. కలెక్టర్ స్పందనతో నెలరోజుల వ్యవధిలోనే అన్ని అనుమతులు పొందుతూ పట్టాల పంపిణీకి చర్యలు చేపట్టారు. లబ్ధిదారులు సంతోషం వ్యక్తం చేస్తూ తమ క్షేమానికై కృషిచేసిన ఎమ్మెల్యేకు కలెక్టర్కు కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే డాక్టర్ కె.మురళీమోహన్ మాట్లాడుతూ పేద ప్రజల అభ్యున్నతే ప్రభుత్వ అధ్యయమని సంవత్సరాలగా పట్టాల కోసం ఎదురుచూస్తున్న ప్రజలకు న్యాయం జరగడం ఎంతో సంతృప్తి కర్గా ఉందన్నారు. ఇళ్ల పట్టాలు లేకుండా ఉన్నవారు ఎవరైనా తమ సమస్యలు నేరుగా తన దృష్టికి తీసుకురావాలని అవసరమైతే ప్రభుత్వం తరపున నేను పూర్తి సహకారంతో ఉంటానన్నారు. అలాగే గ్రామీణ ప్రాంతాల అభివృద్ధి పనులు వేగవంతం చేయడంపై కూడా దృష్టిసారిస్తానన్నారు. ఈ కార్యక్రమంలో తవనం పల్లెతహసిల్దారు సుధాకర్, రాష్ట్ర కార్యదర్శి వెంకటేష్ చౌదరి, తవణంపల్లి క్లస్టర్ ఇంచార్జి మోహన్ నాయుడు, సునీల్ చౌదరి, బంగారుపాలు మార్కెట్ కమిటీ చైర్మన్ భాస్కర్ నాయుడు, ఏ.గొల్లపల్లి సర్పంచ్ ప్రవీణ్, టిడిపి నాయకులు పట్నం గోపి, మండల నాయకులు కార్యకర్తలు అధికారులు పాల్గొన్నారు.

గంగమ్మకు ఎమ్మెల్యే పట్టు వస్త్రాలు సమర్పణ

విశాలాంధ్ర-సత్యవేడు: సత్యవేడు గంగ జాతరను పురస్కరించుకొని నాగలాపురం మండలం సురుటుపల్లి శ్రీపల్లికొండేశ్వరస్వామి దేవస్థానం తరపున స్థానిక ఎమ్మెల్యే కోనేటి ఆదిమూలం అమ్మవారికి పట్టు వస్త్రాలను సమర్పించారు. బుధవారం ఉదయం 10 గంటల సమయంలో ఆలయ కార్య నిర్వహణ అధికారి లత ఆధ్వర్యంలో ఆలయ అధికారులు అమ్మవారికి సారేగా పట్టు వస్త్రాలు, పసుపు, కుంకుమ, గాజులు, దారం, పండ్లు, పూలమాల, లడ్డు ప్రసాదాలతో సత్యవేడు పట్టణం నేతాజీ రోడ్ లోని శ్రీవెంకటేశ్వరస్వామి ఆలయం నుంచి ఎమ్మెల్యే కోనేటి ఆదిమూలం సారెను తీసుకుని మంగళ వాయిద్యాలు, వేదమంత్రోచరణాలు,బాణాసంచా పేలుళ్ల మధ్య ప్రదర్శనగా బయలుదేరి గంగ మెట్ట వద్దకు చేరుకుని పట్టు వస్త్రాలను అమ్మవారికి సమర్పించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కోనేటి ఆదిమూలం మాట్లాడుతూ తిరుపతిలో శ్రీ తాతయ్యగుంట గంగమ్మ జాతరకు వెంకటేశ్వర స్వామి వారి నుండి సారి సమర్పిస్తున్న తరహాలోని ప్రముఖ శైవక్షేత్రమైన శ్రీ పల్లికొండేశ్వర స్వామి దేవస్థానం నుండి శివపార్వతుల ఆశీస్సులతో సత్యవేడు గంగ జాతరకు అమ్మవారికి సారే సమర్పించడానికి శ్రీకారం చుట్టామన్నారు.గత 3 సంవత్సరముల నుండి సారి సమర్పించే కార్యక్రమం చేపట్టడం చాలా సంతోషంగా ఉందని గుర్తుచేశారు. ఈ కార్యక్రమంలో టిడిపి మాజీ మండలాధ్యక్షుడు పరమశివం, మురళి (చికెన్ చిన్న) శశిమోహన్ నాయుడు, శివానందం, అడ్వకేట్ రాజ, వెంకటేశులు, అంబేద్కర్ అసోసియేషన్ మండల అధ్యక్షుడు రమణ ఆలయ అర్చకుడు కార్తికేసన్ తదితరులు పాల్గొన్నారు.

వైభవంగా ముగిసిన జ్యేష్ఠాభిషేకం

స్వర్ణ కవచంలో మెరిసిన శ్రీదేవి, భూదేవి సమేత శ్రీ మలయప్పస్వామివారు

విశాలాంధ్ర-తిరుమల కల్చరల్: తిరుమల శ్రీవారి ఆలయంలో మూడు రోజుల పాటు జరిగిన జ్యేష్ఠాభిషేకం బుధవారం ఘనంగా ముగిసింది. చివరిరోజు ఉభయదేవేరులతో కలిసి శ్రీమలయప్పస్వామివారు బంగారు కవచంలో పునర్ దర్శనమిచ్చారు. మళ్లీ జ్యేష్ఠాభిషేకం వరకు సంవత్సరం పొడవునా స్వామి, అమ్మవార్లు ఈ బంగారు కవచంతో ఉంటారు. ఈ సందర్భంగా ఉదయం శ్రీ మలయప్పస్వామివారు ఉభయనాంచారులతో కలిసి శ్రీవారి ఆలయంలోని సంపంగి ప్రాకారానికి వేంచేపు చేశారు. ఆలయ అర్చకులు, వేదపారాయణదారులు శాస్త్రోక్తంగా మహాశాంతి హోమం నిర్వహించారు. శ్రీమలయప్ప స్వామివారికి, దేవేరులకు స్నపనతిరుమంజనం చేపట్టారు. అనంతరం స్వర్ణ కవచాలకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. సాయంత్రం శ్రీదేవి భూదేవి సమేత శ్రీ మలయప్పస్వామివారికి స్వర్ణ కవచ సమర్పణ వేడుకగా జరిగింది. అనంతరం సహస్రదీపాలంకార సేవలో స్వామి, అమ్మవార్లు బంగారు కవచంలో దర్శనమిచ్చారు. ఆ తరువాత ఆలయ నాలుగు మాడ వీధుల్లో ఊరేగి భక్తులను అనుగ్రహించారు. ఈ సందర్భంగా కల్యాణోత్సవం, ఊంజల్‌సేవ, ఆర్జిత బ్రహ్మోత్సవం సేవలను టీటీడీ రద్దు చేసింది. ఈ కార్యక్రమంలో తిరుమల పెద్దజీయర్‌స్వామి, చిన్నజీయర్‌స్వామి, టీటీడీ బోర్డు సభ్యులు సుచిత్ర ఎల్లా, అదనపు ఈవో సి.హెచ్.వెంకయ్య చౌదరి, పేష్కార్ రామకృష్ణ, తదితరులు పాల్గొన్నారు.

అమ్మవారి తెప్పోత్సవాలు ముగింపు!

గరుడ వాహనంపై విహరించిన పద్మావతీ అమ్మవారు

విశాలాంధ్ర-తిరుపతి కలెక్టరేట్: తిరుచానూరు శ్రీ పద్మావతి అమ్మవారి తెప్పోత్సవాల్లో భాగంగా ఐదవ రోజు బుధవారం పద్మ సరోవరంలో అమ్మవారు తెప్పపై ఏడు చుట్లు విహరించి భక్తులను అనుగ్రహించారు. ఇందులో భాగంగా ఉదయం సుప్రభాతంతో అమ్మవారిని మేల్కొలిపి సహస్రనామార్చన, నిత్యార్చన, నిర్వహించారు. మధ్యాహ్నం స్వామి వారికి వేడుకగా అభిషేకం నిర్వహించారు. ఇందులోభాగంగా పాలు, పెరుగు, తేనె, చందనం, సుగంధ ద్రవ్యాలతో విశేషంగా అభిషేకం చేశారు. సాయంత్రం ఉత్సవమూర్తులను పద్మపుష్కరిణి వద్దకు వేంచేపుచేశారు. సాయంత్రం తెప్పోత్సవం వైభవంగా జరిగింది. అనంతరం శ్రీ పద్మావతీ అమ్మవారు ఆలయ నాలుగు మాడ వీధుల్లో గరుడ వాహనంపై ఊరేగి భక్తులను కటాక్షించారు. ఈ కార్యక్రమంలో ఆలయ డిప్యూటీ ఈవో హరింద్రనాథ్, ఏఈఎస్వో శైలేంద్రబాబు, సూపరింటెండెంట్ రమేష్, ఇన్‌స్పెక్టర్లు చలపతి, సుబ్బారాయుడు, సుభాస్కర్ నాయుడు ఇతర అధికారులు, ఆలయ అర్చకులు, శ్రీవారి సేవకులు, విశేష సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.